తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
10-08-2026
సోమవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 183
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
సిరి
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575

# భాగ్యనగరం బోనమెత్తింది..

సింహవాహిని అమ్మవారి సన్నిధిలో ఆధ్యాత్మిక సందడి.. ప్రభుత్వ తరపున పట్టువస్త్రాల సమర్పణ

## లాల్‌దర్వాజాకు పోటెత్తిన భక్తజనం



- తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు
- మంత్రులు, ప్రజాప్రతినిధులు, సినీ ప్రముఖుల అమ్మవారి దర్శనం
- భక్తుల కోసం ఆరు క్యూలైన్లు.. ప్రత్యేక దర్శన ఏర్పాట్లు
- ఐదు లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం
- 2,500 మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు

హైదరాబాద్, ఆగస్టు 9, (సిరి న్యూస్)

ఆషాఢ బోనాల పండుగతో భాగ్యనగరం భక్తి భావంతో మురిసిపోయింది. ఓల్డ్‌సిటీలోని లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయంతో పాటు నగరంలోని ప్రధాన దేవాలయాలు భక్తులతో కిక్కిరిశాయి. తెల్లవారుజామున 4.30 గంటల నుంచే ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ప్రారంభమయ్యాయి. ఆలయ నిర్వాహకుల తరపున అమ్మవారికి తొలిబోనం సమర్పించారు. బోనం, ఒడిబియ్యం, చీర, సారె సమర్పించేందుకు పెద్ద సంఖ్యలో మహిళలు తరలిరావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.

**అమ్మవారి సేవలో మంత్రులు**

లాల్‌దర్వాజా సింహవాహిని అమ్మవారి ఆలయాన్ని బోనాల జాతర సందర్భంగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మంత్రి శ్రీధర్‌బాబు అక్కన్న మాదన్న మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. కలెక్టర్ ప్రియాంక ఆలయానికి చేరుకుని అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు. ఉదయం నుంచి రాత్రి 10.30 గంటల వరకు భక్తుల బోనాలు, ఒడిబియ్యం,

మిగతా 2వ పేజీలో..






## లార్జెస్ట్ తైక్వాండో లెసన్ కు గిన్నిస్ వరల్డ్ రికార్డు!

- హైదరాబాద్ కేంద్రంగా జరిగిన కార్యక్రమం !
- అంతర్జాతీయ గుర్తింపు గడించిన ఎంజేఅర్ అకాడమీ !
- ఇప్పటికే 30 సార్లు వరల్డ్ రికార్డు !
- అలరించిన నైపుణ్య ప్రదర్శనలు!

హైదరాబాద్ ఆగస్టు9,సిరి న్యూస్:

తైక్వాండో లెసన్ కార్యక్రమానికి అంతర్జాతీయ గుర్తింపు దక్కింది.ఆదివారం హైదరాబాద్ లోని గచ్చిబౌలి జిఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియం లో వందలాది విద్యార్థుల నైపుణ్య ప్రదర్శన అద్యంతం ఆకట్టుకుంది. 30 సార్లు ఇప్పటికే వరల్డ్ రికార్డు సాధించిన మార్షల్ ఆర్ట్స్ గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ప్రతినిదులు డిజిటల్ లింక్ ద్వారా వీక్షించారు. 8 ఏళ్ళ నుండి 70 ఏళ్ళ వరకు ఉన్న క్రీడాకారులు తమ ప్రదర్శనతో వీక్షకులను ఆకట్టుకున్నారు. 35 నిమిషాలపాటు

మిగతా 3వ పేజీలో..






## కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీ హక్కుల పరిరక్షణ

- ఆదివాసీ హక్కులు, ఆత్మగౌరవానికి ప్రభుత్వం కట్టుబాటు
- అడవి, భూమి హక్కులతో పాటు విద్య, ఉపాధికి ప్రాధాన్యం
- అశ్వారావుపేటలో రూ.1,200 కోట్ల అభివృద్ధి పనులు
- గిరిజన చరిత్రను భావితరాలకు చేరేలా కార్యక్రమాలు
- యువత విద్య, నైపుణ్యాలపై దృష్టి సారించాలని పిలుపు

అశ్వారావుపేట, ఆగస్టు 10, (సిరి న్యూస్):

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేటలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ఆదివాసీలు కొమరం భీమ్ పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు.

**హక్కులు, ఆత్మగౌరవమే కొమరం భీమ్ వారసత్వం**

కొమరం భీమ్

మిగతా 2వ పేజీలో..

## ప్రాజెక్టులకు భారీగా వరద ప్రవాహం



- ఆల్మట్టికి 1,05,332 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

3

## పెద్ది కుటుంబానికి బీఆర్ఎస్ అండ.. రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం

- నల్లబెల్లిలో కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్.. పెద్ది సేవలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగం
- పెద్ది చిత్రపటానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ అధినేత
- ఇద్దరు పిల్లలకు చెరో రూ.1 కోటి చొప్పున కేటాయింపు
- తల్లి అమృతమ్మ పేరిట రూ.25 లక్షలు బ్యాంకులో జమ
- కుటుంబ భవిష్యత్‌కు పార్టీ అండగా ఉంటుందని హామీ
- దశదినకర్మ అనంతరం మరిన్ని సహాయక చర్యలపై నిర్ణయం

3





## నాటి పోలీసు అమరుల త్యాగాలే నేటి శాంతికి నిదర్శనం

- వరంగల్‌లో అమరుల కుటుంబాలతో డీజీపీ సీ వీ ఆనంద్ భేటీ
- 'టీజీ-వీర్' యాప్ ప్రారంభం

2

### సైబర్ నేరాలే కొత్త సవాల్.. పోలీసింగ్‌లో అప్రమత్తత తప్పదు

- ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచాలని అధికారులకు సూచన

2

## మ్యాట్రిమోని పరిచయం.. రూ.45 లక్షల సైబర్ మోసం

- హైదరాబాద్‌కు చెందిన 39 ఏళ్ల ప్రైవేటు ఉద్యోగికి టోకరా
- ముంబయికి చెందిన మహిళగా పరిచయం చేసుకున్న యువతి
- రూ.7,500తో మొదలై రూ.45 లక్షలకు చేరిన పెట్టుబడి
- లాభాల ఉపసంహరణకు 30 శాతం పన్ను చెల్లించాలని డిమాండ్
- మల్కాజిగిరి సైబర్ క్రైమ్ పోలీసుల దర్యాప్తు

2






## స్వచ్ఛ ఇంధన హబ్‌గా తెలంగాణ

- యూఎస్ బర్కిలీలో భట్టి విక్రమార్క కీలక భేటీ
- భవిష్యత్ ఇంధన అవసరాలు, గ్రీన్ టెక్నాలజీపై విస్తృత చర్చ
- 2030 నాటికి 500 గిగావాట్ల నాన్-ఫాసిల్ సామర్థ్యంపై వ్యూహాలు
- గ్రిడ్ ఆధునీకరణ, బ్యాటరీ నిల్వ వ్యవస్థలపై పరిశోధకులతో చర్చ

2

## అప్రమత్తంగా ఉండండి..

- ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ
- పలు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం..
- గంటకు 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు
- 24 గంటల్లో తెలంగాణలో పలు ప్రాంతాల్లో వర్షాలు
- హైదరాబాద్ సహా నాలుగు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు
- ఆరు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో భారీ వర్ష సూచన

3

# మ్యాట్రిమోని పరిచయం.. రూ.45 లక్షల సైబర్ మోసం

హైదరాబాద్, ఆగస్టు 10, (సిరి న్యూస్):

పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశంతో మ్యాట్రిమోని వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్న ఓ ప్రైవేటు ఉద్యోగికి ఆన్‌లైన్ పరిచయం భారీ ఆర్థిక నష్టాన్ని మిగిల్చింది. వివాహం చేసుకుంటానంటూ పరిచయమైన ఓ మహిళ.. డ్రాప్‌షిప్పింగ్, పెట్టుబడుల్లో భారీ లాభాలు వస్తాయని నమ్మించి దశలవారీగా రూ.45 లక్షలు పెట్టుబడి పెట్టించింది. చివరకు నగదు తిరిగి తీసుకునే ప్రయత్నం చేయగా 30 శాతం పన్ను చెల్లించాలని చెప్పి, అనంతరం ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి అతడిని సంప్రదించకుండా తప్పించుకుంది.

**మ్యాట్రిమోని వేదికగా పరిచయం**

ఎఫ్ఐఆర్ వివరాల ప్రకారం హైదరాబాద్ హయత్‌నగర్ ప్రాంతానికి చెందిన 39 ఏళ్ల ప్రైవేటు ఉద్యోగి వివాహం చేసుకునేందుకు పేరొందిన మ్యాట్రిమోని వెబ్‌సైట్‌లో తన ప్రొఫైల్‌ను నమోదు చేసుకున్నారు. ఈ ప్రొఫైల్‌ను చూసిన ముంబయికి చెందిన మహిళ ప్రీతి గుప్తా (28) పేరుతో ఫోన్ చేసి పరిచయం చేసుకుంది. అనంతరం వాట్సాప్‌కు చెందిన రెండు నంబర్లు, టెలిగ్రామ్‌కు మరో నంబర్ ఇచ్చి వాటి ద్వారా తరచూ మాట్లాడేది.

మూడు నెలలపాటు ఇద్దరి మధ్య వాట్సాప్ కాల్స్, వీడియో కాల్స్, చాటింగ్ కొనసాగింది. క్రమంగా ఆమెపై నమ్మకం పెరగడంతో తన ఆర్థిక వ్యవహారాల గురించి కూడా ఉద్యోగి ఆమె చెప్పిన మాటలను విశ్వసించినట్లు పోలీసులు తెలిపారు.

**రూ.7,500 నుంచి రూ.45 లక్షలకు**

భవిష్యత్ కోసం తాను నిర్వహిస్తున్న డ్రాప్‌షిప్పింగ్, పెట్టుబడి వ్యాపారంలో నగదు పెడితే అధిక లాభాలు పొందవచ్చని మహిళ అతడిని నమ్మించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తొలుత రూ.7,500 పెట్టుబడితో ప్రారంభించిన ఉద్యోగి.. ఆమె సూచనల మేరకు దశలవారీగా సుమారు రూ.45 లక్షల వరకు పెట్టుబడి పెట్టాడు.

డ్రాప్‌షిప్పింగ్ యాప్‌లో తనకు కేటాయించిన ఖాతాలో లాభాలు వచ్చినట్లు కనిపించడంతో అతడి నమ్మకం మరింత పెరిగింది. అయితే ఆ మొత్తాన్ని ఉపసంహరించుకునే ప్రయత్నం చేయగా 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుందని మహిళ చెప్పినట్లు పోలీసులు తెలిపారు.

**ఫోన్లు స్విచ్ఛాఫ్.. బ్లాక్**

పన్ను చెల్లింపు తదితర కారణాలతో ఉద్యోగిని మరింతగా డబ్బు చెల్లించేలా ఒత్తిడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మహిళ తన ఫోన్లన్నింటినీ స్విచ్ఛాఫ్ చేసింది. మరో ఫోన్ నంబర్ ద్వారా ఆమెను సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆ నంబర్‌ను కూడా బ్లాక్ చేసినట్లు బాధితుడు పోలీసులకు తెలిపాడు.

దీంతో తాను సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించిన ప్రైవేటు ఉద్యోగి మల్కాజిగిరి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు.. మహిళ ఉపయోగించిన ఫోన్ నంబర్లు, పెట్టుబడుల లావాదేవీలు, డిజిటల్ ఖాతాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీ హక్కుల పరిరక్షణ

మొదటిపేజీ తరువాయి

ఆశయాలు నేటికీ ఆదివాసీ సమాజానికి మార్గనిర్దేశం చేస్తున్నాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అడవి, భూమి హక్కులతో పాటు విద్య, ఉపాధి, గృహాలు, మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆదివాసీ భాషలు, సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, జీవన విధానాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువత విద్యను కొనసాగించడంతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**నియోజకవర్గంలో రూ.1,200 కోట్ల పనులు**

అశ్వారావుపేట నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో సుమారు రూ.1,200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు సీతక్క వెల్లడించారు. రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, గృహ నిర్మాణ రంగాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని తెలిపారు.

**గిరిజన చరిత్రను భావితరాలకు**

ఆదివాసీ సమాజంలో ఐక్యత, చైతన్యం, విద్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. కొమరం భీమ్ అర్బన్ పార్కులో గిరిజన మ్యూజియం, గిరిజన విద్యా వికాస భవనం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఆదివాసీ చరిత్ర, సంస్కృతి, పోరాట వారసత్వాన్ని భావితరాలకు చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు.

**వీరుల గాథలను యువతకు పరిచయం**

కొమరం భీమ్, రాంజీ గోండు, సమ్మక్కసారలమ్మ వంటి ఆదివాసీ వీరుల పోరాట చరిత్రను యువతకు పరిచయం చేసే కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల రంగాల్లో ఆదివాసీల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యా చందన, జెడ్పీ సీఈవో నాగలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, ఆదివాసీ జేఏసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఇంధన హబ్‌గా తెలంగాణ

కాలిఫోర్నియా, (సిరి న్యూస్):

తెలంగాణను స్వచ్ఛ ఇంధన రంగంలో ప్రపంచస్థాయి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అమెరికా పర్యటనలో భాగంగా యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, బర్కిలీలోని గోల్డ్‌మన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ పరిధిలో పనిచేస్తున్న 'ఇండియా ఎనర్జీ అండ్ క్లైమేట్ సెంటర్'ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పరిశోధకులు, నిపుణులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో భారత పునరుత్పాదక ఇంధన లక్ష్యాలు, తెలంగాణ భవిష్యత్ ఇంధన ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు.

**500 గిగావాట్ల లక్ష్యంపై వ్యూహాలు**

2030 నాటికి దేశంలో 500 గిగావాట్ల నాన్‌ఫాసిల్ ఇంధన సామర్థ్యాన్ని సాధించేందుకు అవసరమైన కార్యాచరణపై సమావేశంలో చర్చ జరిగింది. శుద్ధ ఇంధన సాంకేతికతల వ్యయం తగ్గుతున్న నేపథ్యంలో ఏర్పడుతున్న కొత్త అవకాశాలను పరిశీలించారు. గ్రిడ్ ఆధునీకరణ, పారిశ్రామిక డీకార్బనైజేషన్, ఆధునిక బ్యాటరీ ఇంధన నిల్వ వ్యవస్థల అనుసంధానం, సమాన అవకాశాలతో కూడిన శక్తి పరివర్తన వంటి అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.

**గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ నమూనా**

తెలంగాణలో అమలు చేస్తున్న పునరుత్పాదక ఇంధన విధానాలను భట్టి విక్రమార్క వివరించారు. పారదర్శకమైన హరిత విధానాలతో పెట్టుబడులను ఆకర్షిస్తూ సౌరశక్తితో పాటు ఇతర పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని విస్తరిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో సోలార్ ప్రాజెక్టులను నిర్వహిస్తున్న విధానాన్ని వివరించారు. పీఎంకుసుమ్ పథకం ద్వారా రైతులకు స్వచ్ఛ ఇంధనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రజాకేంద్రిత విధానాలపై అంతర్జాతీయ ప్రతినిధులు ప్రశంసలు వ్యక్తం చేశారు.

**క్లీన్‌టెక్ తయారీకి ప్రోత్సాహం**

రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు క్లీన్‌టెక్ పరికరాల తయారీ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. సిలికాన్ వ్యాలీ ఆవిష్కరణలు, కాలిఫోర్నియా ఇంధన రంగంలో అనుసరిస్తున్న విధానాలను తెలంగాణ అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవడంపై చర్చించారు.

**యూసీ బర్కిలీతో సంయుక్త అధ్యయనాలు**

విద్యుత్, రవాణా, పారిశ్రామిక రంగాలతో పాటు వాతావరణ స్థిరత్వంపై తెలంగాణ, యూసీ బర్కిలీ కలిసి అధ్యయనాలు చేపట్టే అంశాన్ని సమావేశంలో ప్రస్తావించారు. విధాన నిర్ణేతలకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా రాష్ట్ర ఇంధన భద్రతను, ఆర్థిక పోటీతత్వాన్ని మరింత పెంచేందుకు సహకారం అందించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. రాష్ట్రంలో భవిష్యత్ ఇంధన అవసరాలకు అనుగుణంగా సరికొత్త విధానాలను రూపొందించేందుకు అంతర్జాతీయ అనుభవాలను వినియోగించుకోవాలని భేటీలో నిర్ణయించారు.

# నాటి పోలీసు అమరుల త్యాగాలే నేటి శాంతికి నిదర్శనం

హైదరాబాద్

పోలీసు అమరుల త్యాగాల ఫలితంగానే నేడు రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొన్నాయని తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో విధి నిర్వహణలో నక్సలైట్లతో పోరాడుతూ అమరులైన 28 మంది పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులతో ఆయన ఆత్మీయంగా సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా అమరుల కుటుంబాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'టీజీవీర్' గ్రీవెన్స్ పోర్టల్‌ను డీజీపీ ప్రారంభించారు. ఎక్స్‌గ్రేషియా, ఆర్థిక సాయం, కారుణ్య నియామకాలు, స్థలాల కేటాయింపు, సంక్షేమ పథకాల వంటి అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ఒకే వేదికపై నమోదు చేసుకునేలా ఈ పోర్టల్‌ను రూపొందించారు. అమరుల సేవా వివరాలు, కుటుంబ సమాచారం, ఇప్పటివరకు పొందిన ప్రయోజనాలు, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు కూడా ఇందులో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రాష్ట్ర, యూనిట్ స్థాయిలో అధికారులు ఫిర్యాదుల పరిష్కారాన్ని పర్యవేక్షించే అవకాశం కల్పించారు. అమరుల కుటుంబాలకు క్యూ ఆర్ కోడ్‌తో కూడిన ప్రత్యేక ఫ్యామిలీ కార్డులను డీజీపీ అందజేశారు. ఆ క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే నేరుగా టీజీవీర్ పోర్టల్‌కు చేరుకునేలా ఏర్పాటు చేశారు. ఈ పోర్టల్‌ను రూపొందించిన ఎస్‌ఐబీ అధికారులను అభినందించిన ఆయన, రాష్ట్రంలోని అన్ని యూనిట్ల నుంచి అమరుల కుటుంబాల సమస్యలను సేకరించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

సమావేశంలో అమరుల కుటుంబాలు ఎక్స్‌గ్రేషియా, ఆర్థిక సాయం, స్థలాల కేటాయింపు, రిజిస్ట్రేషన్, పెన్షన్, ఇతర సంక్షేమ అంశాలకు సంబంధించిన ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను డీజీపీ దృష్టికి తీసుకొచ్చాయి. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే వాటి పరిష్కారాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని వరంగల్ పోలీసు కమిషనర్‌కు సూచించారు. తన ఉద్యోగ జీవితాన్ని వరంగల్‌లోనే ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేసుకున్న డీజీపీ, నక్సలైట్ల ప్రభావం తీవ్రంగా ఉన్న రోజుల్లో పోలీసు సిబ్బంది ఎన్నో ప్రాణత్యాగాలు చేశారని చెప్పారు. అప్పటి త్యాగాల వల్లే నేడు ఈ ప్రాంతంలో శాంతియుత వాతావరణం నెలకొన్నదని పేర్కొన్నారు. అనంతరం డీజీపీ నిర్మాణంలో ఉన్న వరంగల్ పోలీసు కమిషనరేట్ నూతన కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. నిర్మాణ పురోగతిని కమిషనర్ వివరించారు. ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందేలా, ఆధునిక సాంకేతికత, నిఘా వ్యవస్థలకు అనుకూలంగా భవనాన్ని తీర్చిదిద్దాలని డీజీపీ సూచించారు. వినియోగంలో లేని పాత భవనాలను తొలగించి, కార్యాలయానికి వెళ్లే అంతర్గత రహదారులను మెరుగుపరచాలని ఆదేశించారు






# సైబర్ నేరాలే కొత్త సవాల్.. పోలీసింగ్‌లో అప్రమత్తత తప్పదు

- నక్సలిజం నుంచి సైబర్ నేరాల దిశగా మారిన సవాళ్లు.. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌పై డీజీపీ సమీక్ష
- ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచాలని అధికారులకు సూచన
- ఏడాదిలో సైబర్ మోసాలతో రూ.1,700 కోట్ల నష్టం
- చిన్నారులను టార్గెట్ చేస్తున్న డ్రగ్స్ ముఠాలపై కఠిన చర్యలు
- 3,758 పోస్టుల్లో 782 ఖాళీలు.. కమిషనరేట్‌లో 50 స్టేషన్లు
- సాంకేతికతతోపాటు మౌలిక పోలీసింగ్‌కు ప్రాధాన్యం

వరంగల్, ఆగస్టు 9, (సిరి న్యూస్):

ఒకప్పుడు నక్సలిజం పోలీసులకు అతిపెద్ద సవాల్‌గా ఉండగా, ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వ్యాప్తి, ఆర్థిక మోసాలు, రోడ్డు భద్రత ప్రధాన సవాళ్లుగా మారాయని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ తెలిపారు. ఆదివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పనితీరును సమీక్షించిన ఆయన.. సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్నప్పటికీ ప్రాథమిక పోలీసింగ్ విధానాలను విస్మరించరాదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందన, ఫిర్యాదుల సకాల పరిష్కారమే పోలీసుల ప్రాథమిక బాధ్యతగా పేర్కొన్నారు.

**సాంకేతికతకు అనుగుణంగా దర్యాప్తు**

ఎన్ఐటీలో జరిగిన సమీక్ష సమావేశంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, టీస్వార్క్, సీఐడీ అధికారులు సైబర్ నేరాల తాజా ధోరణులు, దర్యాప్తు పద్ధతులు, అందుబాటులోకి వచ్చిన సాంకేతిక వ్యవస్థలపై ప్రజెంటేషన్లు ఇచ్చారు. ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగించుకుంటూనే క్షేత్రస్థాయిలో పోలీసింగ్ బలోపేతం చేయాలని డీజీపీ సూచించారు.

తన పోలీసు ప్రస్థానానికి వరంగల్‌తో విడదీయరాని అనుబంధం ఉందని సి.వి. ఆనంద్ గుర్తు చేసుకున్నారు. జిల్లాలో శిక్షణతో తన పోలీసు సేవలు ప్రారంభమయ్యాయని, అనంతరం వరంగల్ రూరల్ ఎస్పీగా పనిచేసిన కాలం తనకు ప్రత్యేకమైనదని తెలిపారు. నక్సలిజం ప్రభావం తీవ్రంగా ఉన్న సమయంలో ల్యాండ్‌మైన్ పేలుళ్లు, దాడుల మధ్య పోలీసులు విధులు నిర్వర్తించారని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో నెలకొన్న శాంతిభద్రతల పరిస్థితి పోలీసు అమరుల త్యాగాల ఫలితమని పేర్కొన్నారు.

**రూ.1,700 కోట్ల సైబర్ మోసాలు**

గత ఏడాది తెలంగాణలో సైబర్ నేరగాళ్ల చేతిలో ప్రజలు సుమారు రూ.1,700 కోట్లు నష్టపోయారని డీజీపీ వెల్లడించారు. మోసానికి గురైన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తే నగదు రికవరీకి అవకాశాలు మెరుగవుతాయని చెప్పారు. ముఖ్యంగా అధిక లాభాల ఆశ చూపుతూ జరిగే పెట్టుబడి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సైబర్ నేరాల నియంత్రణ, దర్యాప్తులో తెలంగాణ దేశంలోనే తొలి స్థానంలో నిలవడం గర్వకారణమని డీజీపీ పేర్కొన్నారు. సైబర్ నేరాల స్వభావం వేగంగా మారుతున్న నేపథ్యంలో పోలీసులు కూడా అదే స్థాయిలో తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు.

**చిన్నారులపై డ్రగ్స్ ముప్పు**

చిన్నారులను ఆకర్షించేందుకు చాక్లెట్ల రూపంలో మాదకద్రవ్యాలను చేరవేసే ప్రయత్నాలు ఆందోళన కలిగిస్తున్నాయని డీజీపీ అన్నారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రగ్స్ నియంత్రణ ఒక్క పోలీసు శాఖతో సాధ్యం కాదని, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, పోలీసులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.

**అంతర్రాష్ట్ర ముఠాలపై నిఘా**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 50 పోలీస్ స్టేషన్లు ఉన్నాయని కమిషనర్ సమీక్ష సందర్భంగా వెల్లడించారు. మొత్తం 3,758 మంజూరైన పోస్టులకు గాను 782 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. బీహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి వచ్చి చైన్‌స్నాచింగ్, బైక్ చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని వివరించారు.

ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు చేపట్టిన 'నేను సైతం' కార్యక్రమాన్ని డీజీపీ అభినందించారు. ప్రజల సహకారాన్ని మరింత విస్తృతం చేసుకుని సాంకేతిక ఆధారిత పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానం, ప్రజల భాగస్వామ్యం, సమర్థవంతమైన మౌలిక పోలీసింగ్‌ను సమన్వయం చేస్తే ప్రజల భద్రతను మరింత పటిష్ఠం చేయవచ్చని సూచించారు.





# భాగ్యనగరం బోనమెత్తింది..

మొదటిపేజీ తరువాయి

చీర, సారె సమర్పణలు కొనసాగనున్నాయి. సాయంత్రం అమ్మవారి శాంతి కల్యాణం నిర్వహించనున్నారు.

**ప్రముఖుల సందడి**

లాల్‌దర్వాజా అమ్మవారిని పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. మంత్రి సీతక్క, ఎంపీ అనిల్ యాదవ్, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, సినీ నటులు విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, గాయని మంగ్లీ తదితరులు అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించారు.

సినీ నటుడు విజయ్ దేవరకొండ తొలిసారిగా అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రొడక్షన్స్ హౌస్‌కు భద్రకాళి అనే పేరు పెట్టుకున్నారని, ఆయనతో పాటు ఆనంద్‌తో కలిసి ఆలయానికి వచ్చినట్టు చెప్పారు. తనతో పాటు అందరి కోరికలు నెరవేరాలని అమ్మవారిని ప్రార్థించినట్టు పేర్కొంటూ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు.

**భక్తులకు సౌకర్యాల కల్పన**

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణంలో ఆరు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. బోనం తీసుకొచ్చే భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు. వీఐపీలు,



సాధారణ భక్తులకు దర్శనం విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్స్‌లు, వైద్య శిబిరాలు అందుబాటులో ఉంచారు. జోగినీలు ముందస్తుగా సమాచారం ఇస్తే వారికి ఇబ్బంది లేకుండా దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేశారు.

సోమవారం రంగం భవిష్యవాణి, పోతురాజుల విన్యాసాలు, భవానీ రథయాత్ర నిర్వహించనున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుతూ అమ్మవారికి బోనం సమర్పించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఆలయాల అభివృద్ధికి రూ.20 కోట్ల నిధులు కేటాయించినట్టు చెప్పారు. జోగినీలు నేరుగా బోనం తీసుకువెళ్లి అమ్మవారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేశామని, వేడుకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరిగేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.

**ఐదు లక్షల మంది రాకపై అంచనా**

ఆషాఢమాసంలో ప్రతి ఏడాది జరిగే బోనాల జాతరకు సింహవాహిని అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఈసారి దాదాపు ఐదు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా 8 దేవాలయాలతో పాటు లాల్‌దర్వాజా పరిధిలోని సుమారు మూడు వేల చిన్న దేవాలయాల్లోనూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. భారీ రద్దీ నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆలయ పరిసరాలు, రద్దీ ప్రాంతాలను 100 సీసీటీవీ కెమెరాలతో పర్యవేక్షిస్తున్నారు. భక్తుల భద్రత కోసం 2,500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. పండుగ వేడుకలు ప్రశాంతంగా కొనసాగేందుకు అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ! శ్రీమతి మంగలి హరిత, భర్త నవీన్ కుమార్, R/o. ఇంటి నం. 3–165, మోమిన్‌పేట్ గ్రామం మరియు మండలం, వికారాబాద్ జిల్లా వారు దిగువ వివరించిన ఆమె ఆస్తిని తనఖాపెట్టుట ద్వారా హౌసింగ్ లోన్ అడ్వాన్స్‌కు రిక్వెస్ట్‌తో నా క్లయింట్ బ్యాంక్ అనగా ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్., సంగారెడ్డి శాఖను సంప్రదించారు.

**ఆస్తి వివరణ మరియు ప్రదేశం**

తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ జిల్లా, మోమిన్‌పేట్ మండలం, మోమిన్‌పేట్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్దగల అసెస్‌మెంట్ నం. 523, PTIN No. 321028200523తో ఖాళీ స్థలం మరియు ఇల్లు కలుపుకుని 104 చ.గజాలు లేదా 86.95 చ.మీటర్ల విస్తీర్ణం మొత్తం, 432 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో ఏ.సి.సి.షీట్స్‌తో నిర్మించిన ఇంటి నం. 1–3–109 యావత్తూ మరియు **సరిహద్దులు:** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: మానయ్య ఇల్లు, తూర్పు: భాను ప్రకాష్ ఇల్లు, పడమర: వీరేశం ఇల్లు.

నా క్లయింట్ తరపున నేను సాధారణ ప్రజలకు హెచ్చరించునది ఏమనగా ఎవరేని వ్యక్తి/ సంస్థపై ఆస్తి కొరకు ఏవేని అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, ప్రయోజనం కలిగి ఉంటే అటువంటి వ్యక్తి ఈ నోటీసు తేదీ నుండి (5) రోజులలోగా అతని / ఆమె/ వారి అభ్యంతరాలు, క్లెయిమ్‌లు మరియు వివాదాలు మొ॥వి తెలియజేస్తూ సంబంధిత డాక్యుమెంటరి రుజువుతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. లేని యెడల పై సదరు ఆస్తికి సంబంధించి ఏ విధమైన 3వ పార్టీ క్లెయిమ్‌లు అభ్యంతరాలు లేనందున సెక్యూరిటీగా పై సదరు ఆస్తిని అంగీకరించుట ద్వారా లావాదేవీతో నా క్లయింట్ ముందుకు సాగుతారు మరియు తరువాత ఎటువంటి క్లెయిమ్‌లు/అభ్యంతరాలు అనుమతించబడవు.

**సం/– ఎ. బాల్ రెడ్డి,** అడ్వకేట్
ఫ్లాట్ నం. 103, శ్రీ సాయి కృష్ణా రెసిడెన్సీ, వీరభద్ర నగర్, న్యూ బస్టాండ్ దగ్గర, సంగారెడ్డి టౌన్ & జిల్లా– 502001
మొబైల్: 9440081128

# లార్జెస్ట్ తైక్వాండో లెసన్ కు గిన్నిస్ వరల్డ్ రికార్డు!





**మొదటిపేజీ తరువాయి**

ఏకధాటిగా సాగిన ప్రదర్శన లో రకరకాల విన్యాసాలు ప్రదర్శించారు. ఒకే సమయంలో క్రమ పద్ధతిలో క్రీడాకారులు చేసిన కార్యక్రమాన్ని డిజిటల్ లింక్ ద్వారా వీక్షించిన గిన్నిస్ బుక్ ప్రతినిదులు నిర్వాహకులను అభినందించారు.

**ఆన్లైన్ లోనే గిన్నిస్ రికార్డు ప్రకటన !**

విద్యార్థుల ప్రతిభా పాటవాలకు ముగ్దులైన గిన్నిస్ బుక్ ప్రతినిధులు లైవ్ టెలికాస్ట్ ద్వారా గిన్నిస్ రికార్డు పూర్తయినట్టు ప్రకటించారు. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధి స్వప్నిల్ నిబంధనల ప్రకారం కార్యక్రమం పూర్తయినందున గిన్నిస్ బుక్ లో రికార్డు ఐనట్టు ప్రకటించారు. వెంటనే వందలాది మంది క్రీడాకారులు, వారి కుటింబీకులు హర్షద్వానాలు తెలియజేసారు.

**చిన్నారుల ప్రతిభను కొనియాడిన మాస్టర్స్!**

30 ఏళ్లుగా తాను గిన్నిస్ రికార్డు కార్యక్రమాలు చేస్తున్నానని హైదరాబాద్ కేంద్రంగా జరిగిన కార్యక్రమం తనను విశేషంగా ఆకట్టుకొందని గ్రాండ్ మాస్టర్ ఏం జయంత్ రెడ్డి తెలిపారు. ఇదే ప్రతిభను కొనసాగిస్తూ మరిన్ని రికార్డులు సాధించాలని క్రీడాకారులను కోరారు.ఎంతో శ్రమకూర్చి కార్యక్రమాన్ని నిర్వహించిన. మాస్టర్ గజేందర్ కుమార్,శ్రీకాంత్, సమన్వయ కర్త సుమన్, సారంగీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఖాజా ఆఫిది ని అభినందించారు.

**ఆనందంలో కేరింతలు కొట్టిన క్రీడాకారులు**

గత కొన్ని రోజులుగా గిన్నిస్ వరల్డ్ రికార్డు కోసం శ్రమిస్తున్న 530మంది క్రీడాకారుల కృషికి ఫలితం దక్కడంతో వారంతా స్టేడియం లో కేరింతలు కొట్టారు. ఆన్లైన్ లో గిన్నిస్ బుక్ లో రికార్డు ఐనట్టు నిర్వాహకులు ప్రకటించంగానే ఆనందంతో క్రీడాకారులు ఉత్సహంగా గెంతులేశారు.

**ప్రత్యేక ఆకర్షణగా మాస్టర్ పర్యవేక్షణ**

క్రీడాకారులను ఉత్సహపరుస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మాస్టర్ గజేంద్ర కుమార్ పర్యవేక్షణ అందరిని ఆకట్టుకుంది. స్టేడియం మొత్తం కలియ తిరుగుతు ఎప్పటికప్పుడు విన్యాసాలను క్రీడాకారులు మరింత ఉత్సాహంగా చేసేలా అయన ఉత్తేజ పరిచారు.కార్యక్రమం లో జరిగిన పలు రకాల విన్యాసాలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అయన సైతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# ప్రాజెక్టులకు భారీగా వరద ప్రవాహం

- **కృష్ణా, గోదావరి బేసిన్లలో పెరుగుతున్న ఇన్‌ఫ్లోలు.. శ్రీశైలంలో 178.74 టీఎంసీల నీటి నిల్వ**
- **ఆల్మట్టికి 1,05,332 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో**
- **జూరాలకు 1,59,318 క్యూసెక్కుల వరద ప్రవాహం**
- **శ్రీశైలంలో 178.74 టీఎంసీల నీటి నిల్వ**
- **నాగార్జునసాగర్‌కు 63,215 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో**
- **ధవళేశ్వరం వద్ద 1,84,546 క్యూసెక్కుల ప్రవాహం**



**హైదరాబాద్, (సిరి న్యూస్):**

తెలంగాణలోని ప్రాజెక్టుల్లోకి వరద ప్రవాహాలు క్రమంగా పెరుగుతున్నాయి. కృష్ణా, గోదావరి నదీ బేసిన్లలో ఎగువ ప్రాంతాల నుంచి నీరు వచ్చి చేరుతుండటంతో ఆయా ప్రాజెక్టుల్లో ఇన్‌ఫ్లోలు గణనీయంగా నమోదవుతున్నాయి. కృష్ణా బేసిన్‌లో ఆల్మట్టి, జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలకు భారీగా నీరు చేరుతుండగా.. గోదావరి బేసిన్‌లో శ్రీరాంసాగర్, శ్రీపాద ఎల్లంపల్లి, ధవళేశ్వరం వద్ద కూడా ప్రవాహాలు కొనసాగుతున్నాయి.

**కృష్ణా బేసిన్‌లో పెరిగిన ప్రవాహాలు**

ఆల్మట్టి ప్రాజెక్టుకు గత 24 గంటల్లో సగటున 1,05,332 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. జూరాల ప్రాజెక్టుకు 1,59,318 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. దీంతో జూరాల నుంచి వివిధ మార్గాల్లో భారీగా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు 1,67,520 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. జలాశయంలో ప్రస్తుతం 178.74 టీఎంసీల నీటి నిల్వ ఉండగా, నీటిమట్టం 878.10 అడుగులకు చేరింది.

**నాగార్జునసాగర్‌కు 63,215 క్యూసెక్కులు**

నాగార్జునసాగర్ జలాశయానికి 63,215 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 145.29 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఎగువ ప్రాజెక్టుల నుంచి కొనసాగుతున్న ప్రవాహాలతో కృష్ణా బేసిన్‌లోని జలాశయాల్లో నీటి లభ్యత మెరుగుపడుతోంది.

**గోదావరి ప్రాజెక్టుల్లోకి నీరు**

గోదావరి బేసిన్‌లోనూ పలు జలాశయాలకు వరద ప్రవాహాలు కొనసాగుతున్నాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు గత 24 గంటల్లో 17,127 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. ప్రాజెక్టులో 41.70 టీఎంసీల నీరు నిల్వ ఉంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 4,357 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, జలాశయంలో 16.01 టీఎంసీల నీటి నిల్వ ఉంది.

**ధవళేశ్వరం వద్ద భారీ ప్రవాహం**

ధవళేశ్వరం వద్ద గోదావరి ప్రవాహం గణనీయంగా కొనసాగుతోంది. గత 24 గంటల్లో 1,84,546 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. ఇందులో 1,69,946 క్యూసెక్కుల నీటిని డెల్టా కాలువలకు విడుదల చేస్తున్నారు. మరో 14,600 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి మళ్లిస్తున్నారు. వరద ప్రవాహాల నేపథ్యంలో ప్రాజెక్టుల నీటిమట్టాలు, ఇన్‌ఫ్లోలు, ఔట్‌ఫ్లోలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

# అప్రమత్తంగా ఉండండి..



**హైదరాబాద్, (సిరి న్యూస్):**

తెలంగాణలో రాబోయే 24 గంటల్లో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు కామారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి, మెదక్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ములుగు, నల్గొండ, నారాయణపేట, సంగారెడ్డి, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు.

**ఉరుములు.. మెరుపులతో వర్షా లు**

భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. వాతావరణంలో మార్పుల నేపథ్యంలో ఉరుములు, మెరుపుల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. అత్యవసరమైతే తప్ప ప్రజలు బహిరంగ ప్రదేశాల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

**40 కి.మీ. వేగంతో గాలులు**

వర్షాలతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గాలుల తీవ్రత కారణంగా చెట్లు, విద్యుత్ స్తంభాల వద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు వాటికి దూరంగా ఉండాలని సూచించారు.

**వాహనదారులు జాగ్రత్త**

వర్షాల సమయంలో రహదారులపై ప్రయాణించే వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడవద్దని హెచ్చరించారు. గాలులు, వర్షాల సమయంలో ప్రయాణాలు చేసేవారు పరిస్థితులను గమనిస్తూ ముందుకు సాగాలని సూచించారు.

**రైతులకు ముందస్తు సూచనలు**

వర్షాల ప్రభావంతో పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. పంటల రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అధికారులు జారీ చేసే సూచనలను పాటించాలని స్పష్టం చేసింది.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణ

**హైదరాబాద్, ఆగస్టు 9:**

క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవాన్ని పురస్కరించుకుని గాంధీభవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకాటి శ్రీహరి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అజారుద్దీన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు.

**స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక ఘట్టం**

భారత స్వాతంత్ర్య పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమానికి ప్రత్యేక స్థానం ఉందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపు దేశ ప్రజల్లో స్వేచ్ఛా ఆకాంక్షను మరింత బలపరిచిందన్నారు. స్వాతంత్ర్యం కోసం అనేక మంది చేసిన త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను భావితరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.

**చారిత్రక ప్రదర్శన సందర్శన**

కార్యక్రమం అనంతరం గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనను కాంగ్రెస్ నేతలు సందర్శించారు. స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించిన అరుదైన ఛాయాచిత్రాలు, చారిత్రక పత్రాలు, అప్పటి ఉద్యమ విశేషాలను పరిశీలించారు. ప్రదర్శనను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాట స్ఫూర్తి యువతకు చేరేలా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

**రాజ్యాంగ స్ఫూర్తే నిజమైన నివాళి**

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల ఆశయాలను కొనసాగించడమే వారికి ఇచ్చే అసలైన గౌరవమని నేతలు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

**ఘనంగా పాల్గొన్న శ్రేణులు**

క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య పోరాట చరిత్రను స్మరించుకుంటూ జాతీయ ఉద్యమ విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న సంకల్పాన్ని నేతలు వ్యక్తం చేశారు.



# పెద్ది కుటుంబానికి బీఆర్ఎస్ అండ.. రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం

**నల్లబెల్లి, (సిరి న్యూస్):**

తెలంగాణ ఉద్యమ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అండగా నిలిచారు. ఆదివారం నల్లబెల్లిలోని పెద్ది స్వగృహానికి వెళ్లిన కేసీఆర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ముందుగా పెద్ది చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆయన.. పెద్ది సుదర్శన్‌రెడ్డి సేవలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. కుటుంబ సభ్యులతో మాట్లాడే సమయంలో కంటతడి పెట్టుకున్నారు. పెద్ది మరణం పార్టీకి, తెలంగాణ ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

**పిల్లల భవిష్యత్‌కు రూ.2 కోట్లు**

పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ తరఫున రూ.2.25 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఆయన ఇద్దరు పిల్లల పేర్లపై చెరో రూ.1 కోటి చొప్పున మొత్తం రూ.2 కోట్లు కేటాయించారు. పెద్ది తల్లి అమృతమ్మ సంక్షేమం కోసం రూ.25 లక్షలను ఆమె పేరుతో బ్యాంకులో జమ చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. పిల్లల చదువు, భవిష్యత్ అవసరాలు, కుటుంబ సంక్షేమానికి సంబంధించి పార్టీ అన్ని విధాలా సహకరిస్తుందని కేసీఆర్ హామీ ఇచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు, వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించిన అనంతరం ఆర్థిక సాయం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

**మరిన్ని సహాయక చర్యలపై నిర్ణయం**

పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ పూర్తయిన అనంతరం జిల్లా పార్టీ నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కుటుంబానికి అవసరమైన ఇతర సహాయ కార్యక్రమాలను కూడా ఆ సమావేశంలో ఖరారు చేయనున్నట్లు తెలిపాయి. భవిష్యత్‌లోనూ పెద్ది కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నాయి.

**కేసీఆర్‌కు ఘన స్వాగతం**

కేసీఆర్ నల్లబెల్లి పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనకు స్వాగతం పలికాయి. మార్గమధ్యంలో పలుచోట్ల కాన్వాయ్‌ను ఆపిన కేసీఆర్ కార్యకర్తలను పలకరించి వారితో మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పారు. జై తెలంగాణ, జై కేసీఆర్ నినాదాలతో నల్లబెల్లి పరిసరాలు మార్మోగాయి.




# ఆదివాసీల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

- **గిరిజన సంక్షేమానికి రూ.18,745.16 కోట్ల కేటాయింపు.. విద్య, ఉపాధి, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**
- **166 గిరిజన గురుకులాల్లో 83 వేల మందికిపైగా విద్యార్థులు**
- **కృత్రిమ మేధ, డిజిటల్ విద్యకు మరింత ప్రాధాన్యం**

**హైదరాబాద్, (సిరి న్యూస్):**

అడవులను సంరక్షించుకుంటూనే అభివృద్ధి వైపు ఆదివాసీ సమాజం ముందుకు సాగాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బంజారా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజనుల హక్కులు, భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 202627 ఆర్థిక సంవత్సరంలో గిరిజన సంక్షేమ రంగానికి రూ.18,745.16 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

**మౌలిక వసతుల విస్తరణకు ప్రాధాన్యం**

గిరిజన ప్రాంతాల్లో విద్య, రహదారులు, తాగునీరు, విద్యుత్, సాగునీరు, వైద్యం, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి చెప్పారు. ఏ గిరిజన గ్రామం అభివృద్ధికి దూరం కాకుండా ప్రతి కుటుంబానికి అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అభివృద్ధి ఫలాలు చివరి కుటుంబం వరకు చేరేలా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

**గురుకులాల్లో విద్యార్థుల ప్రతిభ**

గిరిజన విద్యార్థులు విద్యారంగంలో మంచి ప్రతిభ చూపుతున్నారని లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. ప్రస్తుతం 166 గిరిజన గురుకుల విద్యాసంస్థల్లో 83 వేల మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ స్థాయిల్లో అత్యుత్తమ ఉత్తీర్ణత శాతాలు నమోదవుతున్నాయని చెప్పారు. పలువురు విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీలు, నీట్‌లో సత్తా చాటారని పేర్కొన్నారు. భవిష్యత్‌లో కృత్రిమ మేధ, డిజిటల్ విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు వెల్లడించారు.

**అటవీ సంపదతో ఆదాయ వృద్ధి**

అడవులు గిరిజనుల జీవనానికి ప్రధాన ఆధారమని మంత్రి అన్నారు. ప్రకృతి వనరులను కాపాడుకుంటూనే వాటి ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తేనె, చింతపండు, ఔషధ మొక్కలు వంటి అటవీ ఉత్పత్తులకు విలువ జోడించి మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన మహిళలకు స్వయం ఉపాధి, నైపుణ్య శిక్షణ అవకాశాలను మరింత విస్తరించనున్నట్లు చెప్పారు.

**సంస్కృతి, చరిత్రకు పరిరక్షణ**

గిరిజన భాషలు, జానపద కళలు, సంప్రదాయాలు, చరిత్రను భావితరాలకు అందించడం సమాజ బాధ్యతగా మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న రాంజీగోండ్ గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం ద్వారా ఆదివాసీల పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు పరిచయం చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం గిరిజన సంక్షేమ కార్యక్రమాలను కార్యాచరణ స్థాయిలో అమలు చేస్తోందన్నారు.

కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ బి.ఎం., ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన గిరిజన ప్రముఖులు, ప్రతిభావంతులైన విద్యార్థులను సన్మానించారు. అనంతరం నిర్వహించిన గిరిజన సాంస్కృ



# మమతా బెనర్జీ కాన్వాయ్‌పై నిరసనకారుల దాడి

- హాలిసహర్‌లో కారును చుట్టుముట్టిన ఆందోళనకారులు
- ఇటుకలు, రాళ్లు విసిరారని మమత ఆరోపణ.. ఘటనను ఖండించిన బీజేపీ
- టీఎంసీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తుండగా ఘటన
- కారుపై బురద రాసి బూట్లు, నీళ్ల సీసాలు విసిరిన నిరసనకారులు
- పోలీసుల సమక్షంలోనే దాడి జరిగిందన్న మమతా బెనర్జీ
- తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్న బీజేపీ
- పోలీసు కస్టడీలో టీఎంసీ కార్యకర్త మృతిపై కొనసాగుతున్న వివాదం

**హాలిసహర్, ( సిరి న్యూస్ ):**

పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ అధినేత్రి, మాజీ సీఎం మమతా బెనర్జీకి నిరసన సెగ తగిలింది. ఉత్తర 24 పరగణాల జిల్లా హాలిసహర్‌లో ఆమె ప్రయాణిస్తున్న కాన్వాయ్‌ను ఆందోళనకారులు అడ్డుకుని నిరసన తెలిపారు. కారుపై బురద రాయడంతో పాటు బూట్లు, నీళ్ల సీసాలు విసిరినట్లు తెలుస్తోంది. కొందరు ఇటుకలు, రాళ్లతోనూ దాడి చేశారని మమత ఆరోపించారు. ఈ ఘటనలో తన ప్రాణాలకు ముప్పు ఏర్పడేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఘటనతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర బీజేపీ స్పష్టం చేసింది.

**టీఎంసీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు..**

పోలీసు కస్టడీలో టీఎంసీ కార్యకర్త బిర్జు కియోటో మృతి చెందడంపై ఆ పార్టీ బెంగాల్‌లో ఆందోళనలు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో కియోటో కుటుంబాన్ని పరామర్శించేందుకు మమతా బెనర్జీ హాలిసహర్ వెళ్తుండగా నిరసన ఎదురైంది. ఆందోళనకారులు ఆమె కారును చుట్టుముట్టి నినాదాలు చేశారు. మమతను ఉద్దేశిస్తూ 'దొంగను తరిమికొట్టండి' అంటూ నినాదాలు చేసినట్లు సమాచారం. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు నిరసనకారులను వెనక్కి పంపించే ప్రయత్నం చేశారు.

**'తలకు తగిలితే ప్రాణాలు పోయేవి'**

తన కారుపై ఇటుకలు, రాళ్లు పడి ఉంటే తాను ప్రాణాలతో ఉండేదాన్ని కాదని మమతా బెనర్జీ అన్నారు. బయట నుంచి వచ్చిన సంఘవిద్రోహ శక్తులు పోలీసుల సమక్షంలోనే దాడికి పాల్పడ్డాయని ఆరోపించారు. కారు కిటికీలు మూసి ఉండకపోతే తలకు తీవ్ర గాయమై ప్రాణాలు పోయేవని పేర్కొన్నారు. ఇలాంటి దాడిని తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడలేదని, తమను రక్షించేందుకు పోలీసులు తగిన చర్యలు తీసుకోలేదని ఆమె మండిపడ్డారు. పోలీసులు కేవలం బీజేపీకి రక్షణ కల్పిస్తున్నారని ఆరోపించారు. టీఎంసీ లోక్‌సభ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ, రాజ్యసభ ఎంపీ డోలా సేన్ కూడా ఘటనను తీవ్రంగా ఖండించారు.

**బీజేపీ ఖండన**

మమతా బెనర్జీ కాన్వాయ్‌పై జరిగిన దాడిని బీజేపీ పశ్చిమ బెంగాల్ అధ్యక్షుడు సామిక్ భట్టాచార్య ఖండించారు. ఈ ఘటనతో బీజేపీ కార్యకర్తలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. రాళ్లు, బురద, చెప్పులు విసరడం వంటి చర్యలను తమ పార్టీ సమర్థించదని తెలిపారు. ఇలాంటి ఘటనలు రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తాయని పేర్కొంటూ బాధ్యులను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

**కస్టడీ మరణంపై భిన్న వాదనలు**

బిర్జు కియోటో పోలీసుల అదుపులో ఉన్న సమయంలో అనారోగ్యానికి గురై మరణించడంతో వివాదం ప్రారంభమైంది. పోలీసుల చిత్రహింసల కారణంగానే ఆయన మృతి చెందారని టీఎంసీ ఆరోపిస్తోంది. ఘటనపై స్వతంత్ర దర్యాప్తు నిర్వహించాలని కియోటో భార్య డిమాండ్ చేస్తోంది. అయితే పోలీసుల వాదన మరోలా ఉంది. గుండెపోటు కారణంగానే బిర్జు కియోటో మరణించినట్లు పోలీసులు స్పష్టం చేశారు. ఈ పరస్పర ఆరోపణల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ ఉద్రిక్తత కొనసాగుతోంది.

# మోదీ–జేడీ వాన్స్ ఫోన్ సంభాషణ.. వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ

**న్యూఢిల్లీ, ఆగస్టు 10, ( సిరి న్యూస్ ):**

భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. భారత్-అమెరికా మధ్య కొనసాగుతున్న సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై ఇరువురు నేతలు చర్చించారు. రక్షణ, ఇంధనం, సాంకేతికత, కీలక ఖనిజాలు, సరఫరా గొలుసులు వంటి వ్యూహాత్మక రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించడంపై దృష్టి సారించినట్లు సమాచారం.

**వాన్స్ దంపతులకు మోదీ అభినందనలు**

ఫోన్ సంభాషణ అనంతరం మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందించారు. జేడీ వాన్స్ నుంచి ఫోన్ కాల్ అందిందని తెలిపారు. ద్వైపాక్షిక సంబంధాల్లో కీలక రంగాల్లో సహకారాన్ని మరింత లోతుగా తీసుకెళ్లే అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఇటీవల జేడీ వాన్స్, ఆయన భార్య ఉషా వాన్స్‌కు కుమారుడు జన్మించిన సందర్భంగా మోదీ అభినందనలు తెలిపారు. వాన్స్ కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఎఫ్‌సీఆర్‌ఏ సవరణలపై అభ్యంతరాలు**

ఈ ఫోన్ సంభాషణకు ముందు భారత్‌లో విదేశీ విరాళాల నియంత్రణకు సంబంధించిన ఎఫ్‌సీఆర్‌ఏలో ప్రతిపాదిత మార్పులపై అమెరికా చట్టసభ్యుడు రైలీ మూర్ ఆందోళన వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, ట్రస్టులు, విద్యా సంస్థలు, మత సంస్థలు విదేశీ నిధులు స్వీకరించే విధానంలో మార్పులు తీసుకురావడంపై ఆయన అభ్యంతరం తెలిపారు. ఈ ప్రతిపాదనలు ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే ఆయన చేసిన ఆరోపణలపై భారత్ వైపు నుంచి ఎలాంటి అధికారిక స్పందన వెలువడలేదు.

**రష్యా చమురుపై సుంకాల ప్రభావం**

మరోవైపు రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై అదనపు సుంకాలు విధించే అవకాశం అమెరికా తీసుకుంటున్న చర్యలతో భారత్-అమెరికా ఆర్థిక సంబంధాలు కీలక దశకు చేరాయి. రష్యా చమురు కొనుగోలు చేసే దేశాలపై 100 శాతం వరకు సుంకాలు విధించే అధికారాన్ని అమెరికా అధ్యక్షుడికి కల్పించే ప్రతిపాదనకు సెనేట్ ఆమోదం తెలిపినట్లు సమాచారం. ఈ ప్రతిపాదన చట్టంగా మారాలంటే ప్రతినిధుల సభ ఆమోదం కూడా అవసరం. రష్యా నుంచి భారీగా చమురు దిగుమతి చేసుకునే భారత్‌పై దీని ప్రభావం ఎలా ఉంటుందన్నది కీలకంగా మారింది.

**వాణిజ్య ఒప్పందంపై చర్చలు**

ఇదే సమయంలో భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయి. వాణిజ్య అంశాలతో పాటు రక్షణ, ఇంధనం, ఆధునిక సాంకేతికత, కీలక ఖనిజాలు, సరఫరా గొలుసుల విషయంలో పరస్పర సహకారాన్ని పెంచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాణిజ్య ఒప్పందం విషయంలో ఇరుదేశాలు పరస్పర ప్రయోజనాలను సమన్వయం చేసుకునే దిశగా చర్చలు సాగిస్తున్నాయి.

# విద్యార్థుల పోరాటానికి దిగివచ్చిన ప్రభుత్వం

- 14వ జేపీఎస్సీ పరీక్ష రద్దుకు సర్కార్ సుముఖం
- సీబీఐ దర్యాప్తుపై హామీ కోసం విద్యార్థుల పట్టుబాటు
- ఆగస్టు 10న అసెంబ్లీ ముట్టడికి విద్యార్థుల పిలుపు
- 14వ జేపీఎస్సీ పరీక్ష రద్దుకు ప్రభుత్వం ప్రతిపాదన
- అక్రమాలపై సీఐడీ, ఈడీ దర్యాప్తులకు నిర్ణయం
- 90 రోజుల్లో చార్జిషీట్ దాఖలుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ప్రతిపాదన
- సీజీఎల్ పరీక్ష రద్దు, సీబీఐ విచారణపై విద్యార్థుల డిమాండ్




**రాంచీ, ఆగస్టు 9, ( సిరి న్యూస్ ):**

పేపర్ లీక్, పరీక్షల నిర్వహణలో అక్రమాలపై విద్యార్థులు చేపట్టిన ఉద్యమానికి జార్ఖండ్ ప్రభుత్వం స్పందించింది. 14వ జేపీఎస్సీ పరీక్షను రద్దు చేయడంతో పాటు పరీక్షల నిర్వహణలో అవకతవకలపై దర్యాప్తు, నియామక ప్రక్రియలో సంస్కరణలు చేపట్టేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే సీబీఐ దర్యాప్తుపై స్పష్టమైన హామీ ఇవ్వడంతో పాటు సీజీఎల్ పరీక్షను రద్దు చేయాల్సిందేనని విద్యార్థులు పట్టుబడుతున్నారు. ఈ డిమాండ్లపై స్పష్టత రాకపోతే ఆగస్టు 10న అసెంబ్లీ ముట్టడి చేపడతామని ప్రకటించారు.

**చర్చలు జరిగినా.. కొలిక్కిరాని వివాదం**

విద్యార్థులు, ప్రభుత్వం మధ్య ఆదివారం మరోసారి చర్చలు జరిగాయి. మూడు రోజులుగా కొనసాగుతున్న చర్చల్లో ప్రభుత్వం పలు ప్రతిపాదనలను వారి ముందుంచింది. 14వ జేపీఎస్సీ పరీక్షను రద్దు చేయడం, పరీక్షల్లో చోటుచేసుకున్నాయని ఆరోపణలు వస్తున్న అక్రమాలపై విచారణ చేపట్టడం, భవిష్యత్ నియామకాల్లో మార్పులు తీసుకురావడం వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. అయినప్పటికీ విద్యార్థులు తమ ప్రధాన డిమాండ్ల నుంచి వెనక్కి తగ్గలేదు.

**సీబీఐ విచారణకు డిమాండ్**

సీబీఐ దర్యాప్తు లేకుండా రాష్ట్ర స్థాయి సంస్థలతో విచారణ జరిపితే ప్రయోజనం ఉండదని విద్యార్థి నాయకులు స్పష్టం చేశారు. సీజీఎల్ పరీక్ష రద్దు చేయకపోవడం కూడా తమ ఆందోళనకు పరిష్కారం కాదని తేల్చిచెప్పారు. పరీక్షల నిర్వహణపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నియామక ప్రక్రియను పారదర్శకంగా మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

**సీఐడీ, ఈడీతో దర్యాప్తు**

విద్యార్థులు లేవనెత్తిన డిమాండ్లలో 99 శాతం అంశాలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి సుదివ్య కుమార్ సోను తెలిపారు. 14వ జేపీఎస్సీ పరీక్షతో పాటు 2023 25 బ్యాక్‌లాగ్ నియామకాల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై రెండు కోణాల్లో విచారణ చేపట్టాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. నేరపూరిత అంశాలను రాష్ట్ర సీఐడీ దర్యాప్తు చేయనుండగా.. అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలపై ఈడీ విచారణ కోరనున్నట్లు చెప్పారు.

**90 రోజుల్లో చార్జిషీట్‌కు ప్రతిపాదన**

అక్రమాలకు పాల్పడినట్లు తేలిన వారిపై వేగంగా చర్యలు తీసుకునేందుకు 90 రోజుల్లో చార్జిషీట్ దాఖలు చేసేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. భవిష్యత్ నియామక పరీక్షల నిర్వహణలో లోపాలకు తావులేకుండా నిపుణులతో కూడిన ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది.

ప్రభుత్వం పలు అంశాల్లో సానుకూలంగా స్పందించినప్పటికీ సీబీఐ దర్యాప్తు, సీజీఎల్ పరీక్ష రద్దు వంటి కీలక డిమాండ్లపై స్పష్టత రాకపోవడంతో విద్యార్థుల ఆందోళన కొనసాగుతోంది. దీంతో ఆగస్టు 10న తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంపై ఉత్కంఠ నెలకొంది.

# 'కాక్‌రోచ్ జనతా పార్టీ' జాతీయ కార్యవర్గం ప్రకటన

- యువతే కేంద్రంగా 'ప్రెజర్ గ్రూప్'గా పనిచేస్తామని వెల్లడి
- కార్యవర్గంలోని పలువురికి ఆప్‌తో గత అనుబంధాలపై విమర్శలు
- ఆగస్టు 6న జాతీయ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసిన సీజేపీ
- అభిజీత్ దీప్కేకు నేషనల్ కన్వీనర్ బాధ్యతలు
- దేశవ్యాప్తంగా విస్తరణకు ప్రణాళిక
- 'క్యా బోల్తీ పబ్లిక్' కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్లే యోచన
- కీలక పదవుల్లో ఉన్న పలువురికి ఆప్‌తో గత సంబంధాలున్నాయన్న ఆరోపణలు




**ఛత్రపతి శంభాజీనగర్, ( సిరి న్యూస్ ):**

నీట్ ఉద్యమం నేపథ్యంలో వచ్చిన ప్రజాదరణను కొనసాగిస్తూ 'కాక్‌రోచ్ జనతా పార్టీ' (CJP) తన జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించింది. యువత సమస్యలు, ఆకాంక్షలకు ప్రాధాన్యం ఇస్తూ రాజకీయ పార్టీలకు భిన్నంగా 'ప్రెజర్ గ్రూప్'గా పనిచేస్తామని పార్టీ వెల్లడించింది. ఆగస్టు 6న ఏర్పాటు చేసిన కార్యవర్గంలో పలువురికి గతంలో ఆమ్ ఆద్మీ పార్టీ (AAP)తో అనుబంధం ఉందన్న విమర్శలు తాజాగా చర్చనీయాంశంగా మారాయి. సీజేపీ ఆప్‌కు డ్యూప్లికేట్ లేదా బీటీమ్‌గా వ్యవహరిస్తోందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**రెండు రోజుల సమావేశం తర్వాత కమిటీ**

మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో అభిజీత్ దీప్కే నివాసంలో రెండు రోజులపాటు కోర్ టీమ్ సమావేశం జరిగింది. ఈ భేటీ అనంతరం జాతీయ కార్యవర్గాన్ని ఖరారు చేశారు. రాబోయే రోజుల్లో సంస్థను దేశవ్యాప్తంగా విస్తరించడంతో పాటు 'క్యా బోల్తీ పబ్లిక్' కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకం కావాలని పార్టీ నిర్ణయించింది.

**కీలక బాధ్యతల్లో యువత**

జాతీయ కన్వీనర్‌గా అభిజీత్ దీప్కే (30)ను నియమించారు. కోకన్వీనర్లుగా ఆశుతోష్ రంకా (30), సౌరవ్ దాస్ (27) వ్యవహరించనున్నారు. నేషనల్ ఆర్గనైజేషన్ ఇన్‌ఛార్జ్‌గా అజింక్య షిండే (35), కోఇన్‌ఛార్జ్‌గా దీపక్ బలియాన్ (26) ఎంపికయ్యారు. నేషనల్ సెక్రటరీగా ఆఫ్రీన్ నవాజ్ (34), మీడియా లీడ్‌గా విజయ్ రెడ్డి మల్లంగి (30), లీగల్ అఫైర్స్ లీడ్‌గా రత్నా సింగ్ (31), రిసెర్చ్ అండ్ పాలసీ లీడ్‌గా వైష్ణవి గౌర్ (29), టెక్నాలజీ లీడ్‌గా రోహన్ దేశ్‌పాండే (31), ఫైనాన్స్ లీడ్‌గా యోగేశ్ ఇంగ్లే (33) బాధ్యతలు చేపట్టారు.

**ఇతర నేతలపైనా ఆరోపణలు**

సీజేపీ మీడియా లీడ్, దక్షిణ జోన్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న విజయ్ రెడ్డి మల్లంగికి ఆప్ తెలంగాణతో అనుబంధం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. ఆప్ కార్యక్రమాలు, నిధుల సేకరణ, ఎన్నికల ప్రచారాలకు సంబంధించిన ఆయన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో ఉన్నాయని విమర్శకులు పేర్కొంటున్నారు. ఫైనాన్స్ లీడ్ యోగేశ్ ఇంగ్లే పుణెలో ఆప్ కార్యకర్తగా పనిచేశారని, తూర్పు, ఈశాన్య జోన్ ఇన్‌ఛార్జ్ అంకిత్ భరద్వాజ్ గతంలో ఆప్ వాలంటీర్‌గా ఉన్నారని సమాచారం.

యువతను ప్రధాన బలంగా చేసుకుని దేశవ్యాప్తంగా విస్తరించాలన్న లక్ష్యంతో సీజేపీ కొత్త కార్యవర్గాన్ని ప్రకటించిన నేపథ్యంలో.. దాని నాయకుల గత రాజకీయ అనుబంధాలపై వస్తున్న విమర్శలు సంస్థ ముందున్న తొలి సవాలుగా మారాయి. పార్టీ తనను తాను స్వతంత్ర ప్రజా ఉద్యమ వేదికగా ఎలా నిలబెట్టుకుంటుందన్నది రాబోయే రోజుల్లో కీలకంగా మారనుంది.

**ఆప్‌తో అనుబంధాలపై చర్చ**

సీజేపీ కార్యవర్గంలోని పలువురు గతంలో ఆప్‌తో పనిచేశారన్న అంశం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. పార్టీ వ్యవస్థాపకుడు, నేషనల్ కన్వీనర్ అభిజీత్ దీప్కే 2020-23 మధ్య ఆప్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పనిచేశారని, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆ పార్టీ డిజిటల్, సోషల్ మీడియా కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యారని కొన్ని నివేదికలు పేర్కొంటున్నాయి. కో-కన్వీనర్ ఆశుతోష్ రంకా గతంలో ఆప్ జాతీయ అధికార ప్రతినిధిగా వ్యవహరించారని, 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆ పార్టీతో కలిసి పనిచేశారని పలు కథనాలు వెల్లడించాయి. నేషనల్ ఆర్గనైజేషన్ ఇన్‌ఛార్జ్ అజింక్య షిండే గతంలో ఆప్ మహారాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారని, ఆప్ గోవా సహ ఇన్‌ఛార్జ్‌గా కూడా పనిచేశారని సమాచారం.

# బీజేపీ ఎమ్మెల్యే అల్లుడిపై సంచలన ఆరోపణలు

- నకిలీ గుర్తింపులతో పలువురు మహిళలకు మోసం.. దాదాపు 25 పెళ్లిళ్లు చేసుకున్నాడని ఫిర్యాదు
- కుమార్తెను మోసగాడితో పెళ్లి చేశారని ఎమ్మెల్యే ఆరోపణ
- రియల్ ఎస్టేట్ వ్యాపారినంటూ అల్లుడి తండ్రి పరిచయం
- పలు రాష్ట్రాల్లో మహిళలను మోసం చేసి కోట్లాది రూపాయలు కొల్లగొట్టినట్లు ఆరోపణ
- అనుజ్ త్రివేది, ప్రకర్ త్రివేదిల అరెస్టు
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్



**లక్నో, ఆగస్టు 10, ( సిరి న్యూస్ ):**

ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీ ఎమ్మెల్యే చేసిన ఫిర్యాదు సంచలనంగా మారింది. సెవతా నియోజకవర్గ ఎమ్మెల్యే జ్ఞాన్ తివారీ తన కుమార్తె ప్రగ్యాను మోసపూరిత వ్యవహారాలకు పాల్పడుతున్న వ్యక్తికి వివాహం చేశారని ఆరోపిస్తూ పోలీసులను ఆశ్రయించారు. తన అల్లుడు ప్రకర్ త్రివేది వేర్వేరు పేర్లు, నకిలీ గుర్తింపులను ఉపయోగించి పలువురు మహిళలను మోసం చేశాడని, దాదాపు 25 పెళ్లిళ్లు చేసుకున్నట్లు ఆరోపించారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు అనుజ్ త్రివేది, అతడి కుమారుడు ప్రకర్ త్రివేదిలను అరెస్ట్ చేశారు.

**2024లో కుమార్తె వివాహం**

ఎమ్మెల్యే ఫిర్యాదు ప్రకారం.. తన కుమార్తె ప్రగ్యాకు మిశ్రిఖ్ ప్రాంతానికి చెందిన ప్రకర్ త్రివేదితో 2024లో వివాహం జరిగింది. వివాహ సమయంలో ప్రకర్ తండ్రి అనుజ్ తాను ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారినని పరిచయం చేసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అతడి గత నేర చరిత్ర, కేసులకు సంబంధించిన వివరాలను దాచిపెట్టారని ఆరోపించారు. పెళ్లికి ముందు త్రివేది కుటుంబం గురించి పలువురు ప్రభావవంతమైన వ్యక్తుల నుంచి సమాచారం సేకరించామని, వారు సానుకూలంగా చెప్పడంతో వివాహానికి అంగీకరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**రెండున్నరేళ్ల తర్వాత వెలుగులోకి**

వివాహం జరిగిన రెండున్నరేళ్ల తర్వాత సోషల్ మీడియా, ఇతర మార్గాల ద్వారా ప్రకర్ త్రివేది వ్యవహారాల గురించి తమ కుటుంబానికి సమాచారం అందిందని జ్ఞాన్ తివారీ తెలిపారు. వేర్వేరు రాష్ట్రాల్లో మహిళలను నకిలీ గుర్తింపులతో పరిచయం చేసుకుని మోసం చేశాడని, వారి నుంచి కోట్లాది రూపాయలు తీసుకున్నట్లు ఆరోపించారు. అతడు దాదాపు 25 వివాహాలు చేసుకున్నట్లు కూడా ఎమ్మెల్యే తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వ్యవహారం బయటపడిన తర్వాత త్రివేది కుటుంబంతో తమ కుటుంబం అన్ని సంబంధాలను తెంచుకున్నట్లు తెలిపారు.

**కఠిన చర్యలకు డిమాండ్**

ఈ ఘటన తమ కుటుంబాన్ని తీవ్రంగా కలచివేసిందని, తన వ్యక్తిగత ప్రతిష్టకు కూడా భంగం కలిగిందని జ్ఞాన్ తివారీ పేర్కొన్నారు. మోసాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనుజ్ త్రివేది దోషిగా తేలితే మరణశిక్ష విధించాలని, తన అల్లుడు ప్రకర్ త్రివేది కూడా నేరాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను ఎమ్మెల్యే కోరారు. కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది.





# బోయిన్‌పల్లిలో భక్తి శ్రద్ధలతో బోనాల సందడి..

- బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్‌లో ఘనంగా బోనాలు..
- అమ్మవారికి పసుపు కుంకుమలతో పూజలు..
- డప్పుల మోతల మధ్య భక్తులతో సందడి..
- ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని మాజీ కార్పొరేటర్ ప్రార్థనలు..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9 ( సిరి న్యూస్ ):**

తెలంగాణ జానపద సంస్కృతికి, భక్తి పరంపరకు ప్రతీకగా భాసిల్లే ఆషాఢ బోనాల మహోత్సవాలు ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ డివిజన్లలో అంబరాన్నంటే భక్తి పారవశ్యంతో అంగరంగ వైభవంగా కొనసాగాయి. అమ్మవారి ఆలయాలన్నీ భక్తుల రాకతో కిటకిటలాడుతూ, బోనాల సందడితో ఆధ్యాత్మిక వాతావరణం నెలకున్నాయి. మహిళలు రంగురంగుల బోనాలను శిరస్సుపై పెట్టుకుని, డప్పు వాయిద్యాల నడుమ, పోతురాజుల విన్యాసాల మధ్య అమ్మవారి సన్నిధికి చేరుకుంటూ కనువిందైన దృశ్యాలను ఆవిష్కరిస్తున్నారు. ఈ శుభ సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ డివిజన్లలోని పలు అమ్మవారి ఆలయాలను మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ప్రత్యేకంగా సందర్శించి, అమ్మవారికి పట్టు వస్త్రాలతో, పసుపు కుంకుమలతో అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సకల శుభాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం భక్తులతో మమేకమై బోనాల వేడుకల్లో పాల్గొని, డప్పు చప్పుళ్లకు అనుగుణంగా అడుగులు వేస్తూ, భక్తులకు వ్యక్తిగతంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆషాఢ బోనాల పండుగ కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఐక్యతకు, సంస్కృతీ సంప్రదాయాలకు, దేవతల పట్ల భక్తి విశ్వాసాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై అడుగడుగునా వర్షించాలని, నగరం సుభిక్షంగా, శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల సంబరాలను కన్నుల పండువగా తిలకించారు..



# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి.

**రామాయంపేట, ఆగస్టు 9 (సిరి న్యూస్)**

మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆకాంక్షించారు. రామాయంపేట పట్టణంలో ఆదివారం మహంకాళమ్మ అమ్మవారి బోనాల ఉత్సవం వైభవంగా జరిగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో తిరుపతిరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని తిరుపతిరెడ్డి అన్నారు. తరతరాలుగా వస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అమ్మవారి కృపతో ప్రజల జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని కోరుకున్నట్లు తెలిపారు. బోనాల ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.అనంతరం ఆలయ అర్చకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# ఘనంగా మహంకాళి బోనాలు..

- అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రోహిత్ రావు
- పూర్ణ కుంభంతో ఎమ్మెల్యే రోహిత్‌కు ఘన స్వాగతం..
- మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు
- రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్ రావు
- రామాయంపేటలో ఆధ్యాత్మిక శోభ..

**రామాయంపేట, ఆగస్టు 9 (సిరి న్యూస్)**

రామాయంపేట పట్టణంలో శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఆదివారం నాడు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా మహంకాళి టెంపుల్ పండితులు, ఆలయ నిర్వహకులు పూర్ణ కుంభంతో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా రామాయంపేట పట్టణంలోని వివిధ దేవాలయాలను ఎమ్మెల్యే సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఫలహారం బండి, రథయాత్ర కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి ఉత్సవాల్లో భాగస్వాములయ్యారు. రామాయంపేట పట్టణంలోని పలు దేవాలయాల్లోకి వెళ్లి పూజలు చేశారు. కార్యకర్తలతో మోటార్ సైకిల్ పై పర్యటించారు ఈ కార్యక్రమంలో దేవాలయం ఈవో రవికుమార్, పండితులు, రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోనాల సందర్భంగా రామాయంపేట పట్టణమంతా భక్తి శ్రద్ధలతో సందడిగా మారింది. అనంతరం ఆలయ పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించారు.

# సెప్టెంబర్ లోపు సీపీఎస్ రద్దు చేయాలి



- 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలి.
- పిఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి.

**మెదక్**

**ఆగష్టు,09(సిరి న్యూస్)**

సెప్టెంబర్ 1వ లోపు రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు సీపీఎస్ రద్దు చేయాలని అలాగే 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయలని,పిఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లింగారెడ్డి గారి మల్లారెడ్డి ఆదివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఉపాధ్యాయులందరికి పిఆర్సి ని అమలు చేయడం వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.లేనిపక్షంలో పిఆర్టియు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకుని, నిర్ణీత గడువులోగా అమలు చేయాని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సుభాష్‌రెడ్డి,నందరం రఘుబాబు,నరేందర్ రెడ్డి, రాజేందర్ లు పాల్గొన్నారు.





# పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి

- రామాయంపేట సిఐ సైదా నాయక్.
- పర్యవేక్షణ ఉండకపోతే ఇబ్బందులే.
- పిల్లల అదృశ్యం కేసును చేదించిన పోలీసులు.
- పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు

**రామాయంపేట, ఆగస్టు 9**

**(సిరి న్యూస్)**

తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంచాలని రామాయంపేట సీఐ సైదా సూచించారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కేసీఆర్ కాలనీకి చెందిన ముగ్గురు విద్యార్థులు అదృశ్యమైన ఘటనలో పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. చివరకు విద్యార్థుల ఆచూకీని గుర్తించి సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాలకు వెళ్తున్నామని తల్లిదండ్రులకు చెప్పి బయటకు వచ్చిన ముగ్గురు విద్యార్థులు అక్కన్నపేట రైల్వే స్టేషన్‌కు వెళ్లారు. అక్కడ కొంతసేపు ఆడుకుంటుండగా కొందరు వ్యక్తులు వారిని బెదిరించడంతో భయపడి తిరిగి ఇళ్లకు చేరుకున్నారు. అయితే ఇంటికి వచ్చిన విషయంపై తల్లిదండ్రులు మందలిస్తారనే భయంతో మళ్లీ రైలులో ఎక్కి మహారాష్ట్రకు వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి కామారెడ్డి రైల్వే స్టేషన్‌కు చేరుకున్న విద్యార్థులు స్టేషన్ పరిసరాల్లో సంచరిస్తుండగా వంశీసాగర్ అనే యువకుడు వారిని గమనించాడు. అనుమానం రావడంతో పోలీసులకు సమాచారం అందించాడు. వెంటనే స్పందించిన పోలీసులు విద్యార్థులను తమ అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు. అనంతరం వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి, పిల్లలను సురక్షితంగా అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ సైదా మాట్లాడుతూ.. పిల్లలు పాఠశాలకు వెళ్తున్నారా? పాఠశాలకు వెళ్లకుండా ఎక్కడికి వెళ్తున్నారు? అనే విషయాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలు, ఆలోచనలు తెలుసుకోవాలని తెలిపారు. పిల్లల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా వారి కదలికలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పిల్లలు అదృశ్యమైన వెంటనే ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సీఐ సైదా కోరారు. పోలీసులకు సమాచారం అందించిన వంశీసాగర్‌ను అభినందించారు. పోలీసుల చొరవతో ముగ్గురు విద్యార్థులు సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేరడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.






# సీజేఐ సూర్యకాంత్‌కు నిరసన సెగ

**హైదరాబాద్, ఆగస్టు 10, (సిరి న్యూస్):**

హైదరాబాద్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ (నాల్సార్) యూనివర్సిటీ 2026 స్నాతకోత్సవానికి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడంపై విద్యార్థుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. 2026 బ్యాచ్‌కు చెందిన 450 మందికిపైగా విద్యార్థులు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్లు, ఇతర అధికారులకు లేఖ రాస్తూ ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరారు.

**నిరసనలపై వైఖరిని ప్రశ్నించిన విద్యార్థులు**

ఇటీవల జంతర్‌మంతర్ వద్ద జరిగిన నిరసనల్లో పోలీసుల వ్యవహారంపై సీజేఐ స్పందించిన తీరుపై విద్యార్థులు ప్రశ్నలు లేవనెత్తారు. జూలై 23న పార్లమెంట్ మార్చ్ సందర్భంగా పోలీసుల చర్యలకు సంబంధించిన వీడియో ఆధారాలను పరిశీలించేందుకు జస్టిస్ సూర్యకాంత్ ఆసక్తి చూపలేదని వారు లేఖలో పేర్కొన్నారు. నిరసనకారులపై జరిగిన పోలీసుల చర్యలను పరిగణనలోకి తీసుకోకుండా వ్యవహరించడం తమను ఆందోళనకు గురిచేసిందని తెలిపారు.

**యువతపై వ్యాఖ్యలపైనా అభ్యంతరం**

భారత యువతను 'బొద్దింకలు'గా పోల్చిన వ్యాఖ్యలను కూడా విద్యార్థులు ప్రస్తావించారు. యువతకు సంబంధించిన ఇలాంటి వ్యాఖ్యలు, నిరసనకారుల సమస్యలపై స్పందించిన తీరు పట్ల సున్నితత్వం లోపించిందని వారు అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులు, న్యాయ సూత్రాలకు ప్రాధాన్యం ఇచ్చే విద్యాసంస్థలో చదువుతున్న తమకు ఈ అంశాలు ముఖ్యమని స్పష్టం చేశారు.

**తుది నిర్ణయానికి ముందు అభిప్రాయాలు పరిగణించాలి**

స్నాతకోత్సవ తేదీ, ముఖ్య అతిథి ఎంపికపై అధికారిక ప్రక్రియ ఇంకా పూర్తికాలేదని విద్యార్థులు పేర్కొన్నారు. తుది నిర్ణయం తీసుకునే ముందు తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.



# ఎలుక పల్లి గ్రామంలో ఘనంగా బోనాల పండుగ

**వెల్దుర్తి,ఆగస్టు 09,(సిరి న్యూస్ ):**

వెల్దుర్తి మండలంలోని నూతనంగా ఏర్పడ్డ ఎలుకపల్లి గ్రామపంచాయతీలో పోచమ్మ, ఎల్లమ్మ తల్లి కి బోనాలు పండగలు ఘనంగా నిర్వహించారు. గ్రామం నుండి మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయం వద్దకు వెళ్లి అమ్మవార్లకు బోనాలు సమర్పించి బోనాల పండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా...గ్రామ సర్పంచ్ పావని శివలింగం, మాట్లాడుతూ...గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని, గ్రామాన్ని కాపాడాలని,పాడి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామాన్ని సంతోషంగా ఉంచి పిల్లాపాపలను చల్లగా చూడాలని ప్రతి ఇంటినుండి గ్రామ దేవతకు బోనాలు సమర్పించి వేడుకున్నట్టు వారు తెలిపారు.ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు.బోనాల పండుగ కావడంతో గ్రామానికి పెద్ద ఎత్తున ఆడపడుచులు, బంధువులు తరలివచ్చి బోనాల పండుగలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు, భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.



# రాంరెడ్డి బావి గ్రామంలో వైభవంగా నల్లపోచమ్మ బోనాల పండుగ

**గుమ్మడిదల ఆగస్టు 9 (సిరి న్యూస్ ):**

గుమ్మడిదల మండల పరిధిలోని రాంరెడ్డి బావి గ్రామంలో ఆషాఢమాసం సందర్భంగా నల్లపోచమ్మ అమ్మవారి బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారి ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పెద్దలు, నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామ సర్పంచ్ సామల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు సమన్వయంతో బోనాల పండుగ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉదయం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, నల్లపోచమ్మ అమ్మవారికి అభిషేకం, అలంకరణ తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. సాయంత్రం మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను ఎత్తుకొని ఆలయానికి చేరుకున్నారు. మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకొని తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల్లో పండుగ సందడి నెలకొంది. చిన్నారులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను ఆనందంగా జరుపుకున్నారు. గ్రామస్తులంతా ఐక్యంగా బోనాల పండుగను నిర్వహించడంతో రాంరెడ్డి బావి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రతి సంవత్సరం ఆషాఢమాసంలో నల్లపోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించడం గ్రామంలో ఆనవాయితీగా వస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామ ప్రజలందరి సహకారంతో ఈ ఏడాది కూడా బోనాల పండుగను ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.



# పట్టుదలతో చదివి.. జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబరిచిన పేరాల గౌతం

- **మాదిగ జాగృతి సంఘం, బీసీ ,ఎస్సీ ,ఎస్టీ జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో**
- **తల్లిదండ్రులు పేరాల శ్రీనివాస్, అంజలి లను అభినందించారు.**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి,ఆగస్టు 09, (సిరి న్యూస్ )**

నాగారం మండలం మామిడిపల్లి గ్రామ నివాసి అయిన బీసీ ,ఎస్సీ ,ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు పేరాల శ్రీనివాస్ కుమారుడు పేరాల గౌతం ఇటీవల విడుదలైన జేఈఈ ఆల్ ఇండియా మెయిన్స్ లో అర్హత సాధించి ఝార్ఖండ్ లో కెమికల్ ఇంజనీరింగ్ సీటు సంపాదించినందుకు నాగారం మండల కేంద్రంలో మాదిగ జాగృతి సంఘం, బీసీ ,ఎస్సీ ,ఎస్టీ జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శాలువతో సత్కరించి అంబేద్కర్ స్ఫూర్తిని వారు ప్రజలకి అందించిన రాజ్యాంగాన్ని వివరిస్తూ జై భీమ్! జై భారత రాజ్యాంగం !! నినాదం తో భారత రాజ్యాంగంలో కొన్ని అంశాలను ప్రజలకి తెలియపరచి పరిచి అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మరియు మాదిగ జాగృతి సంఘం మరియు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు దున్నపోతుల విజయరామరాజు, మహారాజ్ పేరాల శ్రీనివాస్ మహారాజ్ చిప్పలపల్లి నాగార్జున మహారాజ్ దర్పన్ చంటి అఖిల్ శ్రీకాంత్ భాను స్వామి బన్నీ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.





# రామాయంపేటలో భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలు

- **గ్రామదేవతలకు బోనాలు సమర్పించిన భక్తులు..**
- **మహంకాళి మాత ఆలయంలో మూడు రోజులపాటు వైభవంగా ఉత్సవాలు.**
- **అమ్మవారి నామస్మరణతో మార్మోగిన పట్టణం.**

**రామాయంపేట, ఆగస్టు 9 (సిరి న్యూస్)**

ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా ఆదివారం నాడు రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గ్రామదేవతలను కొలుస్తూ భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించడంతో పట్టణంలోని ఆలయాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

**మూడు రోజులపాటు మహంకాళి మాత ఉత్సవాలు**

రామాయంపేట పట్టణంలోని శ్రీ మహంకాళి మాత దేవాలయంలో మూడు రోజులపాటు బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. చివరి రోజు అమ్మవారికి బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మహిళలు బోనాలు ఎత్తుకుని మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.
అమ్మవారి నామస్మరణలు, మంగళ వాయిద్యాల శబ్దాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ కుటుంబాలను చల్లగా చూడాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

**అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ పాలకవర్గం**

బోనాల ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య, కౌన్సిలర్ నాగరాజు గుప్తాతో పాటు మున్సిపల్ పాలకవర్గం సభ్యులు మహంకాళి మాత ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ధనధాన్యాలతో వర్ధిల్లాలని మహంకాళి మాతను ప్రార్థించినట్లు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

**భక్తిభావంతో పులకించిన రామాయంపేట**

బోనాల సందర్భంగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఎటుచూసినా ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకుని, అమ్మవారి నామస్మరణ చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. భక్తుల సందడితో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి.
అమ్మవారికి బోనం సమర్పించడం ద్వారా తమ మొక్కులు తీర్చుకున్న భక్తులు.. కుటుంబాలు సుభిక్షంగా ఉండాలని, గ్రామాలు పాడిపంటలతో కళకళలాడాలని, ప్రజలపై అమ్మవారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. దీంతో రామాయంపేటలో ఆషాఢ బోనాల ఉత్సవాలు భక్తి, సంప్రదాయం, సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి.

# చీదేళ్ల లో కాంగ్రెస్ కుటుంబాలను ఓదార్చిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

- **సర్పంచ్ వరికల్లు పద్మా శ్రీనివాస్, ఉప సర్పంచ్ దేవరం ప్రభాకర్ రెడ్డి**
- **జిల్లా నాయకులు గుర్రం అమృత రెడ్డి, రణబోతు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించినారు.**
- **మరణించిన వ్యక్తులు:**
- **క్రీస్తు శేషులు పందుల నాగమ్మ, జెరిపోతుల మణెమ్మ,**
- **చిన్నపంగి లచ్చయ్య , తండు శేషమ్మ, కనుమంతరెడ్డి కృపాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించినారు.**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి,ఆగస్టు 09, (సిరి న్యూస్ )**





పెన్ పహాడ్ మండలం చీదేళ్ల గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన వారి గురించి తెలుసుకొని నేరుగా వారి ఇంటికి వెళ్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని తెలిపారు. ఈ విషాదకర సంఘటన లో భాగంగా వారు మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ముందుంచి కాంగ్రెస్ పార్టీకి తోడుగా నిలబడి పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి తోడుగా ఉంటానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా పరామర్శించిన చీదేళ్ళ గ్రామ పంచాయతీ సర్పంచ్ వరికల్లు పద్మా శ్రీనివాస్, ఉప సర్పంచ్ దేవరం ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు గుర్రం అమృత రెడ్డి, రణబోతు శ్రీనివాస్ రెడ్డి అదేవిధంగా పరెడ్డి లింగారెడ్డి వెన్న సైదిరెడ్డి గొట్టిపర్తి గోపయ్య, మాజీ ఉపసర్పంచ్ బిజీగ గోపి మర్రిపల్లి సంతోష్ మున్సిపల్ కౌన్సిలర్ ఏలుగురి ఇందిరా వీరయ్యగౌడ్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, మాజీ ఎంపీటీసీ ఏలుగూరి వెంకటేశం, జిల్లా కాంగ్రెస్ నాయకులు నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల బిక్షం రెడ్డి, వెన్న ఉపేందర్, చిత్తలూరి జానయ్య, బొల్లెం వెంకన్న, రామకృష్ణ(ఆర్కె), నర్సింగ్ కిరణ్, బూర సత్యనారాయణ మరియు వార్డు సభ్యులు , మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొనడం జరిగింది.



# బాలానగర్‌లో బోనాల సందడి..

- **బోనాల వేడుకల్లో యుగంధర్ రెడ్డి సందడి..**
- **నల్ల పోచమ్మ, ఎల్లమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు..**
- **ప్రజల సుఖశాంతుల కోసం అమ్మవారికి ప్రార్థనలు..**
- **వేడుకల్లో భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు..**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9 ( సిరి న్యూస్ ):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల పండుగను పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్‌లో బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఫిరోజ్‌గూడ, బాలానగర్, రాజు కాలనీ ప్రాంతాల్లోని శ్రీ నల్ల పోచమ్మ, శ్రీ ఎల్లమ్మ ఆలయాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో శాంతి, అభివృద్ధి, సౌభ్రాతృత్వం మరింతగా వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, పల్లె సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబమని, తరతరాలుగా కొనసాగుతున్న ఈ పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. అమ్మవారి కృపతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.
బోనాల వేడుకల సందర్భంగా ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొంది. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో వైడబ్ల్యూఏ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, మేడ్చల్ జిల్లా మత్స్యకారుల కమిటీ ఉపాధ్యక్షుడు, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముక్తార్ అహ్మద్, స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు..







## స్లాబ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

**పటాన్ చెరు, ఆగస్టు 9, (సిరి న్యూస్):**
'జెపి కాలనీ డివిజన్ పరిధి లోని ఆల్విన్ కాలనీ బండల మల్లన్న దేవాలయం పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న వ్యాపార సముదాయం స్లాబ్ నిర్మాణ పనులను ఆదివారం ఉదయం పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధి, నిర్వహణ కోసం సొంత నిధులతో వ్యాపార సముదాయ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆల్విన్ కాలనీ ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి దేవాలయాలలో నిర్వహించిన ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల్లో పాల్గొని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణితశాస్త్రం లో డి.హరితకు పీ హెచ్.డీ

**పటాన్ చెరు, ఆగస్టు 9, (సిరి న్యూస్):**
హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని దాదా హరిత డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సాధారణీకరించిన మెట్రిక్ ప్రదేశాలలో స్థిర బిందు సిద్ధాంతం, దాని అనువర్తనాల పై ఒక అధ్యయనం చేసి, ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి, సహమార్గదర్శి డాక్టర్ కె.రామకోటేశ్వరరావు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.
ఈ సిద్ధాంత వ్యాసం, సంక్లిష్టమైన గణిత సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించే గణితశాస్త్రం లోని ఒక ముఖ్యమైన శాఖ అయిన ఫిక్స్ డ్ పాయింట్ థియరీ రంగానికి ముఖ్యమైన తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. ఈ పరిశోధన, జనరలైజ్డ్ మెట్రిక్ స్పేసెస్ లో ఇప్పటికే ఉన్న పరిజ్ఞానాన్ని బలపరిచే, భవిష్యత్తు పరిశోధనలకు పటిష్టమైన పునాదిని వేసే అనేక నూతన సైద్ధాంతిక ఫలితాలను అందిస్తుందన్నారు.
ఈ పరిశోధన ఫలితాలు పరిశోధకులకు ప్రయోజనం చేకూర్చి, గణితం, సైన్స్, ఇంజనీరింగ్ లో మరింత పురోగతిని ప్రోత్సహిస్తాయని ఆశిస్తున్నట్టు తెలియ జేశారు. డాక్టర్ హరిత సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ముత్తంగి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు

- **తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థుల సందడి**

**పటాన్ చెరు, ఆగస్టు 9, (సిరి న్యూస్):**
పటాన్ చెరు డివిజన్ పరిధి ముత్తంగి లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఆషాఢ మాస బోనాల వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తి శ్రద్ధలతో, ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా విద్యార్థులు వివిధ రకాల సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు.
బోనాల పండుగ విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో బోనాల వేడుకలతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. రాజేష్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులకు మన పండుగల ప్రాముఖ్యతను చిన్ననాటి నుంచే తెలియజేయడం ద్వారా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. బోనాల పండుగ ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులు తెలుసుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడంతో బోనాల వేడుకలు వైభవంగా జరిగాయి.

## రూ.54 కోట్ల మెఫెడ్రోన్ స్వాధీనం

**యాదాద్రి-భువనగిరి, (సిరి న్యూస్):**
యాదాద్రిభువనగిరి జిల్లాలో భారీ డ్రగ్స్ తయారీ, అక్రమ రవాణా వ్యవహారాన్ని పోలీసులు ఛేదించారు. బీబీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండమడుగు గ్రామంలో ఎస్ఓటీ, స్థానిక పోలీసులు చేపట్టిన సంయుక్త ఆపరేషన్‌లో దాదాపు రూ.54 కోట్ల విలువైన 27 కిలోల మెఫెడ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కొండమడుగు గ్రామ శివారులో అనుమానాస్పదంగా కనిపించిన ఎంహెచ్49సీడబ్ల్యూ1313 నంబర్ ఫార్చ్యూనర్ కారును తనిఖీ చేయగా డ్రగ్స్‌తో పాటు సుమారు 40 కిలోల అసిటోన్ లిక్విడ్ లభించింది.

**ల్యాబ్‌లోనే మెఫెడ్రోన్ తయారీ**
కారులో లభించిన డ్రగ్స్‌పై దర్యాప్తు చేపట్టిన పోలీసులు కొండమడుగులోని 'వేటుకూరి ల్యాబ్స్'లో అక్రమంగా మెఫెడ్రోన్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఇతర సహచరుల సహకారంతో అక్కడ డ్రగ్స్ తయారీ జరుగుతున్నట్లు నిర్ధారించుకుని ల్యాబ్‌పై దాడి చేశారు. ఈ సందర్భంగా మెఫెడ్రోన్ తయారీకి ఉపయోగిస్తున్న రియాక్టర్, సెంట్రిఫ్యూజ్‌తో పాటు ఇతర పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**నలుగురు నిందితుల అరెస్టు**
ఈ కేసులో ప్రధాన నిర్వాహకుడిగా గుర్తించిన నాగ్‌పూర్‌కు చెందిన చేతన్ మధుకర్ మెష్రామ్ (49), తయారీ ప్రక్రియలో సహకరించిన అస్సాంకు చెందిన ముజామల్ హక్ (25), డ్రగ్స్ రవాణాలో భాగస్వామిగా ఉన్న నాగ్‌పూర్‌కు చెందిన ఆకాశ్ అశోక్ గవాండే (31), వేటుకూరి ల్యాబ్స్ ఇన్‌చార్జిగా పని చేస్తున్న చందానగర్‌కు చెందిన ఉపద్రష్ట రమణ మూర్తి (65)లను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించారు.

# మైసమ్మ, నల్లపోచమ్మ ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు

- **ఆషాఢ మాసం చివరి ఆదివారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివశంకర్ ముదిరాజ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9 (సిరి న్యూస్ ):**



ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా చివరి ఆదివారం మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా పరిధిలోని మేడ్చల్ రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఉన్న మైసమ్మ, నల్లపోచమ్మ అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజల్లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివశంకర్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం ఆలయాలకు చేరుకున్న దుర్గం శివశంకర్ ముదిరాజ్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు మొక్కులు సమర్పించి, సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆషాఢ మాస బోనాల సందర్భంగా ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. దీంతో మైసమ్మ, నల్లపోచమ్మ ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా దుర్గం శివశంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించడం తెలంగాణలో తరతరాలుగా వస్తున్న గొప్ప ఆధ్యాత్మిక సంప్రదాయమని అన్నారు. బోనాల పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో పండుగను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉండాలని, ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత పెంపొందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆషాఢ మాస బోనాల చివరి ఆదివారం కావడంతో మైసమ్మ, నల్లపోచమ్మ ఆలయాలకు భక్తుల రాక పెరిగింది. ఆలయ నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, స్థానికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులు, భద్రతకు సీఐటీయూతోనే భరోసా..

- **కిర్బీ కార్మికుల అభినందన సభలో చుక్క రాములు**

**రామచంద్రపురం, ఆగస్టు 9 (సిరి న్యూస్):**
కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, చారిత్రాత్మక వేతన ఒప్పందాలు సీఐటీయూతోనే సాధ్యమని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, కిర్బీ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్‌స్‌ను రద్దు చేయాలని, ఇందుకోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కిర్బీ పరిశ్రమలో చారిత్రాత్మక వేతన ఒప్పందం జరిగిన సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో రామచంద్రపురం ఎల్ఐజీ భారత్ ఫంక్షన్ హాల్‌లో అభినందన సభ నిర్వహించారు. ఎల్ఐజీ చౌరస్తా నుంచి ఫంక్షన్ హాల్ వరకు కార్మికులు భారీ ర్యాలీ చేపట్టారు. సభలో చుక్క రాములు మాట్లాడుతూ.. తాజా వేతన ఒప్పందంతో 117 మంది క్యాజువల్ కార్మికులు పర్మినెంట్ కానున్నారని తెలిపారు. ఇప్పటివరకు కిర్బీ పరిశ్రమలో 235 మంది కార్మికులను పర్మినెంట్ చేయించిన ఘనత సీఐటీయూకే దక్కుతుందన్నారు. ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ రాజీలేని పోరాటాలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కిర్బీ యూనియన్ ప్రతినిధులు, వివిధ పరిశ్రమల కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## అనంతపురంలో మెదక్ జిల్లావాసికి ఘన సన్మానం

- **గిరిజన సంక్షేమం, సామాజిక సేవలకు గుర్తింపు.**
- **ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ధనావత్ శివకు ఘన సన్మానం.**

**మెదక్**
**ఆగస్టు,9(సిరి న్యూస్)**
ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణకు చెందిన సానీక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ధనావత్ శివను ఘనంగా సన్మానించారు.మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తాండా కు చెందిన ధనవత్ శివ సానిక్ష ఫౌండేషన్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు చేపట్టారు.
గిరిజన సంక్షేమం, సామాజిక చైతన్యం, యువతలో బాధ్యతా భావం పెంపొందించడం, గిరిజనుల హక్కులు-సంక్షేమంపై అవగాహన కల్పించడంలో చేస్తున్న సేవలను గుర్తించి ఈ సన్మానం అందించారు.
ఈ సందర్భంగా ధనావత్ శివ మాట్లాడుతూ గిరిజనుల విద్య, ఉపాధి, ఆరోగ్యం, హక్కుల పరిరక్షణతో పాటు యువతలో నాయకత్వ లక్షణాల పెంపొందింపునకు తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు. "మన ఊరు-మన బాధ్యత" అనే ఆలోచనతో గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యమన్నారు. తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి గిరిజన సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న సామాజిక, సాంస్కృతిక అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ కుమార్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, శ్రీ సేవాలాల్ మహారాజ్ ఏడవ తరం వారసుడు ఎస్.కే. సుబ్రహ్మణ్యం నాయక్, బంజారా ఫౌండేషన్ చైర్మన్ కమల్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.







## భానూరు బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- **ఆత్మీయ స్వాగతం పలికిన టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

**పటాన్ చెరు, ఆగస్టు 9, (సిరి న్యూస్):**
ఆషాఢ మాసం పురస్కరించుకొని ఆదివారం పటాన్ చెరు మండలం భానూరు గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగలో శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామదేవతల ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గ్రామానికి చేరుకున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలతో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల వేడుకలతో భానూరు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామ దేవతలను భక్తిశ్రద్ధలతో కొలవడం తెలంగాణ ప్రజల ఆచార సంప్రదాయాల్లో భాగమని పేర్కొన్నారు. బోనాల పండుగను ప్రజలంతా ఐక్యంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవడం అభినందనీయమన్నారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోపాల్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, రవీందర్ రెడ్డి, నరేందర్, సాగర్, శివయ్య, నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## రామచంద్రాపురంలో ఘనంగా ఆషాఢ మాస బోనాలు..

**రామచంద్రాపురం, ఆగస్టు 9 (సిరి న్యూస్):**
ఆషాఢ మాస బోనాల సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పలు అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయసముద్రం చెరువు కట్ట సమీపంలోని పోచమ్మ దేవాలయం, బీహెచ్ఈఎల్ పెద్దమ్మ దేవాలయం, ఓల్డ్ ఎం.ఐ.జి.లోని రేణుక ఎల్లమ్మ దేవాలయంతో పాటు పలు ప్రాంతాల్లోని అమ్మవారి ఆలయాల్లో వారు దర్శనం చేసుకున్నారు. రాయసముద్రం పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థించారు. ఆషాఢ మాస బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్న భక్తులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆషాఢ మాస బోనాలు.. పూజలు చేసిన పుష్ప నగేష్

**రామచంద్రాపురం, ఆగస్టు 9 (సిరి న్యూస్):**
ఆషాఢ మాస బోనాల సందర్భంగా రామచంద్రాపురం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓల్డ్ రామచంద్రాపురం, ఎస్సీ బస్తీ, కసిరెడ్డిపల్లి, శ్రీనివాస్ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన బోనాల వేడుకలు, తొట్టెల ఊరేగింపులో పాల్గొన్నారు. అలాగే మల్లికార్జున నగర్, మయూరి నగర్, కనుకుంట ప్రాంతాల్లో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.
ఈ సందర్భంగా పుష్పనగేష్ మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలకు ఆషాఢ మాస బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# పోషకాల గని ఉసిరి...

ఉసిరి.. పోషకాల గని. దీనిని ఊరగాయలు, మార్మాలాడే, మిఠాయి, రసం, చ్యవన్‌ప్రాష్ రూపంలో వినియోగిస్తారు. ఉసిరిలో యాంటీ ఆక్సిడెంట్, క్యాన్సర్ నిరోధక, శోథ నిరోధక లక్షణాలకు ఉన్నాయి. ఇది అత్యంత శక్తివంతమైన పండ్లలో ఒకటిగా పరిగణించబడుతుంది. అనేక వ్యాధులను నయం చేయడానికి ఉసిరిని వాడుతుంటారు. ఉసిరిలోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఇవాళ ఉసిరి వల్ల కలిగే 6 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.



**కార్తికమాసంలో ఉసిరి సందడి మొదలవుతుంది. ఉసిరిలో.. షడ్రసాలలోని ఉప్పు తప్పింటి మిగిలిన అన్ని రుచులూ ఉంటాయి. ఉసిరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అందరికీ తెలుసు. చాలా మంది ఉసిరిని రెగ్యులర్‌గా తీసుకుంటూ ఉంటారు. ఉసిరి జ్యూస్ తాగినా , ఎండబెట్టి వరుగులు చేసినా, మురబ్బా చేసినా, రోటి పచ్చడి చేసినా, నిల్వ ఉండే ఊరగాయ చేసినా దీనిలోని పోషక విలువలు పదిలంగానే ఉంటాయి. ఉసిరిని సింపుల్‌గా సూపర్ ఫుడ్ అని పిలవచ్చు. ఆయుర్వేదంలో ఉసిరి వినియోగం చాలా ఎక్కువ. దీనిలో విటమిన్ సీ, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, కెరోటిన్, బీ–కాంప్లెక్స్‌తోపాటు ఇతర విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. దీనిలో ఔషధ గుణాలూ పుష్కలంగా ఉంటాయని నిపుణుల చెబుతున్నారు. ఉసిరి రోజు తీసుకుంటే కలిగే ప్రయోజనాలు తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.**





- రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఉసిరిలో పాలీఫెనాల్స్, విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. ఇది శరీరాన్ని వైరస్‌లు, బ్యాక్టీరియా నుండి రక్షిస్తుంది. అంతేకాదు.. ఆక్సీకరణ ఒత్తిడి నుండి కూడా రక్షిస్తుంది. మెరుగైన మెటబాలిజం నిర్వహించడానికి సహాయపడుతుంది.
- రక్తాన్ని శుభ్రపరుస్తుంది.. టాక్సిన్ చర్మం, జుట్టు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. శరీరంలో శక్తిస్థాయిని తగ్గిస్తుంది. ఉసిరిని తీసుకోవడం వల్ల శరీరంలో రక్తం, హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. శరీరంలో ఉండే చెడు పదార్థాలను బయటకు పంపిస్తుంది. ఉసిరి కాయలను తినడం వల్ల టాక్సిన్ స్థాయిలను తగ్గించవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉండేందుకు ఉపకరిస్తుంది.
- రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.. ఆమ్లాలో ఉండే పాలీఫెనాల్‌లు శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి, దీర్ఘకాలిక అనారోగ్య పరిస్థితుల నుండి రక్షిస్తుంది. ఉసిరి.. శరీరాన్ని ఇన్సులిన్ వైపు మరింత రియాక్టివ్‌గా చేస్తుంది. ఇన్సులిన్ శోషణను పెంచుతుంది. ఈ విధంగా రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది. మధుమేహం లక్షణాలను తగ్గించడానికి పచ్చి ఉసిరి తినడం చాలా ప్రయోజనకరం. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది.
- జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. ఉసిరిలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకం, విరేచనాలు మొదలైన జీర్ణ రుగ్మతల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. ఇది కాకుండా, ఉసిరి తినడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఇది గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తుంది. తద్వారా అసిడిటీని నివారిస్తుంది.
- మానసిక ఆరోగ్యానికి మంచిది.. ఉసిరిలో ఉండే ఫైటోన్యూట్రియంట్లు మెదడు కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. అదనంగా, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది జ్ఞాపకశక్తిని పదును పెడుతుంది. ఇది శరీరంలో ఒత్తిడి తగ్గించే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది కనుక ఇది మరింత ఉపయుక్తం అని చెప్పాలి.
- జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది.. ఆమ్లాలో విటమిన్ సి, టానిన్లు, అమైనో ఆమ్లాలు, అవసరమైన కొవ్వు ఆమ్లాలు జుట్టు పోషణను అందిస్తాయి. ఉసిరి నూనె జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తుంది. ఇది చుండ్రు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. జుట్టు పీహెచ్ స్థాయిలను బ్యాలెన్స్ చేసి.. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. నెత్తిమీద ఆమ్లా నూనెను మర్దనా చేయడం వల్ల జుట్టు అకాలంగా నెరిసిపోకుండా ఉంటుంది. జుట్టు యొక్క సహజ రంగును కాపాడుతుంది.



# టిప్స్ పాటిస్తేనే పకోడీ కరకరలాడు తుంది

- ఎర్రగా వేగి కరకరలాడుతూ ఉండే ఉల్లిపాయ తీపి మసాలాల పరిమళంతో ఇంకా ఇంకా తినాలనిపిస్తుంది. సాయంత్రాలు టీతో ఉంటో ఆ రుచి అద్భుతంగా ఉంటుంది. చూడ్డానికి బాగా తెలిసిన రెసిపీలా అనిపిస్తుంది, కానీ కొన్ని పద్ధతులు టిప్స్ పాటిస్తేనే పకోడీ గట్టిగా కరకరలాడుతూ ఉంటుంది, లేదంటే మరో రుచితో మెత్తగా పకోడీ తయారవుతుంది కానీ ఈ తీరులో గట్టిగా కరకరలాడుతూ మాత్రం ఉండదు పకోడీ.
- కచ్చితంగా స్వీట్ షాప్ వారి తీరులో కారకరలాడే గట్టి పకోడీ ఇంట్లో చేయాలంటే కింద టిప్స్ చుడండి, అప్పుడు కచ్చితమైన రెసిపీ మీకు తెలుస్తుంది.
- ఉల్లిపాయ: ఉల్లిపాయ చీలికలుగా తరుక్కోవాలి. అంటే ఉల్లిపాయని మధ్యలో కోసి ఆ తరువాత నిలువుగా తరుక్కోవాలి. ఉల్లిపాయలు కూడా మరీ సన్నంగా తరుక్కోకండి. చిప్స్ చీరె స్లైసర్తో ఉల్లిపాయని చేరుకోవచ్చు కానీ మరీ సన్నగా రేకుల్లా వస్తాయ్ ఉల్లిపాయలు, అంత సన్నంగా ఉంటె నూనెలో పకోడీ వేగేలోపే ఉల్లిపాయ మాడిపోతుంది. మీ దగ్గర సైజు అడ్జస్ట్ చేసుకునే స్లైసర్ ఉంటె తప్పకుండా స్లైసర్ వాడుకోవచ్చు.
- పిండి కలిపే తీరు:మసాలాలు ఉల్లిపాయల్లో వేసి పిండితే నీరొస్తుంది ఉల్లిపాయల్లోంచి, అప్పుడు సెనగపిండి బియ్యం పిండి వేసి పిండి గట్టిగా తడిపొడిగా కలుపుకోవాలి. పిండి జారుగా తడితడిగా ఉండకూడదు. పిండి తడి పొడిగా గట్టిగా కాకుండా జారుగా నీరు నేరుగా ఉంటె మీకు గట్టి పకోడీ రాదు, మెత్తని పకోడీ వస్తుంది.
- కాబట్టి పిండుకున్న ఉల్లిపాయల్లో పిండి వేసి ఎక్కువగా వత్తకుండా కలుపుకుంటే సరిపోతుంది.
- నీరు: నిజానికి ఈ గట్టి పకోడీకి అసలు నీరు అవసరంలేదు. అవసరమైతే ఒక్క చెంచా వేసుకోండి చాలు.

**పకోడీ వేసే తీరు:**

- పిడికెడు పకోడీ పిండిని చేతిలోకి తీసుకుని గట్టిగా పిండుతూ నూనెలోకి వదలాలి అప్పుడు చిన్న చిన్న ముద్దలుగా నూనెలోకి పడుతుంది. అంతే గాని పిండిని చిన్న చిన్న ఉండలుగా వేయరు ఈ పకోడీ.

**పకోడీ వేపే తీరు:**

- మరిగే నూనెలో పకోడీ పిండి వేసి మీడియం ఫ్లేమ్ మీదే నిదానంగా వేపుకోవాలి. మీడియం ఫ్లేమ్ మీద వేగితేనే పిండి లోపలి దాకా ఉడుకుతుంది, నీరుగా ఉండే ఉల్లిపాయ ఎర్రగా వేగుతుంది. ఎక్కువ మంట మీద వేపితే పైన రంగొస్తుంది లోపల పిండిగ ముద్దగా నిపిస్తుంది పకోడీ.



The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

సోమవారం
ఆగస్టు-10-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 210

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 5

గురుకులాల్లో పార్ట్‌టైమ్

## ఉపాధ్యాయుల నియామకం



- అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం
- రీజినల్ కోఆర్డినేటర్ నర్సింగరావు

3

సంగారెడ్డి, ఆగస్టు 9 (సిరి న్యూస్): సంగారెడ్డి జిల్లా పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026–27 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన (పార్ట్‌టైమ్) ఉపాధ్యాయులు, అధ్యాపకులుగా పనిచేయడానికి అర్హత కలిగిన, ఇంగ్లిష్ మీడియంలో బోధించగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ నర్సింగ్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.



## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా?

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు నిలిపివేత

- సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల ఎదురుచూపులు
- ఫీజులు చెల్లించలేక కళాశాలల చుట్టూ తిరుగుతున్న పేద విద్యార్థులు
- విద్యార్థుల హక్కుల కోసం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- ఎస్సీ కార్పొరేషన్‌కు కేటాయింపులు ఘనం.. ఖర్చు మాత్రం స్వల్పమే
- బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లకు నిధులేవీ?
- బీఆర్ఎస్ హయాంలో రూ.19 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్
- పేదరికం, కులం చదువుకు అడ్డుకాదని విద్యార్థులకు హరీశ్‌రావు సూచన
- చదువుతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపు

5

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. డిగ్రీలు, ఇంజినీరింగ్ కోర్సులు పూర్తి చేసినప్పటికీ కళాశాలల నుంచి సర్టిఫికెట్లు పొందలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థుల హక్కులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల కోసం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. సిద్ధిపేటలో నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ అవార్డులు ఆదివారం అందజేసి మాట్లాడారు. 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దళిత విద్యార్థులకు అవార్డులు అందజేసి అభినందించారు.

సిద్దిపేట, ఆగస్టు 9 (సిరి న్యూస్)

## గంజాయి తాగకండి.. చెడు దారిలో వెళ్ళకండి



### చిన్న పిల్లల చేతికి సెల్ ఫోన్లు ఇవ్వొద్దు

గంజాయిని అరికట్టేందుకు సీఎం కఠిన చర్యలు

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డిలో అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు



4



సంగారెడ్డి, ఆగస్టు 9 (సిరి న్యూస్): రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కఠిన చర్యలు తీసుకుంటున్నారని.. యువత గంజాయి కి బానిసలుగా మారవద్దని.. చిన్న పిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వొద్దని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సూచించారు. ఆదివారం రాత్రి సంగారెడ్డి పట్టణంలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో బోనాల పండుగ అత్యంత వైభవంగా జరిగింది. గత 40 ఏళ్లుగా ఈ ఉత్సవాలను ఆయన నిరంతరాయంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి నివాసం నుంచి భవాని మందిర్ మీదుగా దుర్గమ్మ గుడి వరకు నిర్వహించిన శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో, కోలాహలంగా సాగింది. భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు.





## బ్రాహ్మణుల సంక్షేమానికి పాటుపడతా

మంత్రి కొండా సురేఖ, బ్రాహ్మణ పరిషత్తు ద్వారా మరిన్ని నిధులు

- రాబోయే రోజులు మనకు మంచి రోజులు
- మెదక్ లో సంఘ భవనం కు కృషి చేస్తా
- జ్యోతిష్య రత్న బిరుదు అందుకున్న సలక కృష్ణమూర్తి శర్మ
- విజయవంతమైన ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు
- ప్రతిభావంతులందరికీ సన్మానం,ప్రశంసా పత్రాలు
- జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సలక రాజేశ్వర శర్మ

2







# బ్రాహ్మణుల సంక్షేమానికి పాటుపడతా

## మంత్రి కొండా సురేఖ, బ్రాహ్మణ పరిషత్తు ద్వారా మరిన్ని నిధులు

- రాబోయే రోజులు మనకు మంచి రోజులు
- మెదక్ లో సంఘ భవనం కు కృషి చేస్తా
- జ్యోతిష్య రత్న బిరుదు అందుకున్న సలక కృష్ణమూర్తి శర్మ
- విజయవంతమైన ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు
- ప్రతిభావంతులందరికీ సన్మానం,ప్రశంసా పత్రాలు
- జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సలక రాజేశ్వర శర్మ

### ప్రముఖ వ్యాఖ్యాత, ఉపాధ్యాయులు వైద్య శ్రీనివాసర్మకు కళావాచస్పతి బిరుదు ప్రధానం



**రామాయంపేట, ఆగస్టు 9 (సిరి న్యూస్)** బ్రాహ్మణుల సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూలంగా ఉందని, దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ద్వారా నిధులను తీసుకువచ్చి సాధ్యమైనంత తొందరలో మెదక్ పట్టణంలో జిల్లా బ్రాహ్మణ సంఘ భవనం నిర్మాణానికి శాయశక్తుల కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షుడు మోత్కూరు రామ శర్మ తెలిపారు. ఆదివారం నాడు మెదక్ మండలం ముత్తాయికోట లోని శ్రీ సిద్ది రామేశ్వర దేవాలయంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు సంబరాల ను 2026 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మ ణులు అన్ని రంగాల్లో రాణించడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మీ అందరి సహకారం, ప్రేమానురాగాలు ఉన్నందువల్ల తాను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు. బ్రాహ్మణులకు ఎలాంటి కష్టం ఎదురైనా తనను సంప్రదించాలని సూచించారు. అలాగే సంఘం అందరికీ అండగా ఉంటుందన్నారు. అనంతరం మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సలాక రాజేశ్వరి శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఆషాడమాస సంబరాలలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరు రామ శర్మ చేతుల మీదుగా బ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకుడు, తుప్రాన్ పట్టణానికి చెందిన జ్యోతిష పండితుడు సలాక కృష్ణమూర్తి శర్మ కు జ్యోతిష్య రత్న అవార్డును అందుకున్నారు అలాగే కళా వాచస్పతి బిరుదును ఉత్తమ ఉపాధ్యాయుడు, వ్యాఖ్యాత మెదక్ పట్టణానికి చెందిన వైద్య శ్రీనివాస్ శర్మ అందుకున్నారు. 20 సంవత్సరాలుగా వ్యాఖ్యాన రంగంలో పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాలలో అనేకమార్లు ఉత్తమ వ్యాఖ్యాతగా పురస్కారాలు అందుకు న్న వైద్య శ్రీనివాస్ శర్మ కు ఈ పురస్కారం లభించినందున పలువురు బ్రాహ్మణ సంఘ పెద్దలు అభినందనలు తెలియజేశారు. అలాగే వివిధ రంగాల్లో విశేష కృషికృషి చేసిన వారందరినీ వేదికపైకి పిలిచి ఘనంగా సన్మానించారు. గత ఏడాది నిర్వహించిన గోరింటాకు సంబరాలకు బ్రాహ్మణ కుటుంబాల నుంచి విశేష స్పందన లభించిందని, అదే ఉత్సాహంతో ఈ ఏడాది కూడా జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణ కుటుంబాల వారందరూ కుటుంబ సమేతంగా పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారని జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సలాక రాజేశ్వర శర్మ తెలిపారు మహిళల కోసం ప్రత్యేకంగా గోరింటాకు అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. కుటుంబ సభ్యుల సమక్షంలో భర్తలు తమ భార్యలకు గోరింటాకు పెట్టే సంప్రదాయ కార్యక్రమంతో పాటు అంత్యాక్షరి, సంగీత్, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో రోజంతా ఆహ్లాదకర వాతావరణంలో వేడుకలు కోనసాగాయి. అలాగే విద్యారంగంలో ప్రతిభ కనబరిచిన పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు, ఐఐటీ, ఎన్ఐటీ, ఎంబీబీఎస్ తదితర ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులు, అలాగే వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన చిన్నారులను జిల్లా బ్రాహ్మణ సంఘం తరఫున ఘనంగా సన్మానించాను. యువతను ప్రోత్సహించడం, వారి ప్రతిభను గుర్తించి అభినందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే వారికి అవసరమైన వసతి సౌకర్యం కూడా కల్పించారు మహిళలు, పురుషులు అందరూ సంప్రదాయ దుస్తుల్లో హాజరయ్యారు కోలాటాల్లో పాల్గొనే వారు తమ కోలలను వెంట తెచ్చుకున్నారు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించి ఈ సామాజిక, సాంస్కృతిక వేడుకను విజయవంతం చేశారు. ఈ విషయాన్ని జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శలాక రాజన్న, ప్రధాన కార్యదర్శి గౌరీరాజ కాశీనాథ్ రావు రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తుప్రాన్,మెదక్ డివిజన్ అధ్యక్షులు సలాక్ ఆత్రేయ శర్మ, దేశాయిపేట లింగమూర్తి శర్మ, సంఘం నాయకులు సలాక కృష్ణమూర్తి శర్మ, సోమయాజుల రవీందర్ శర్మ, దేశాయిపేట నాగరాజు శర్మ, డి. జి. శ్రీనివాస శర్మ, శాస్త్రుల కృష్ణమూర్తి శర్మ సిద్ధాంతి, తిగుళ్ల నరసింహమూర్తి, శ్రీవాండ్ల కృష్ణమూర్తి, పొద్దార్ నరేందర్ బాబు, శ్రీకాంత్ శర్మ తో పాటుగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో మహిళలు, సంఘ నాయకులు పాల్గొన్నారు.







# గురుకులాల్లో పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల నియామకం

- అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం - రీజినల్ కోఆర్డినేటర్ నర్సింగరావు

**సంగారెడ్డి, ఆగస్టు 9 (సిరి న్యూస్): సంగారెడ్డి జిల్లా పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన (పార్ట్‌టైమ్) ఉపాధ్యాయులు, అధ్యాపకులుగా పనిచేయడానికి అర్హత కలిగిన, ఇంగ్లీష్ మీడియంలో బోధించగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ నర్సింగ్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.**

### డిగ్రీ లెక్చరర్ పోస్టులు..

సంగారెడ్డి డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, బోటనీ, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ప్రతిభా జూనియర్ కళాశాల (బాలురు)లో కామర్స్, మానూర్ ఎట్ కరాస్ గుత్తి పాఠశాల & జూనియర్ కళాశాల (బాలికలు)లో మ్యాథ్స్, నారాయణఖేడ్ పాఠశాల & జూనియర్ కళాశాల (బాలురు)లో జువాలజీ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు.

### పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులు...

సిర్గాపూర్ పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు)లో మ్యాథ్స్, కాంగ్టి పాఠశాల & జూనియర్ కళాశాల (బాలురు)లో ఫిజికల్ సైన్స్, బయో సైన్స్, సోషల్ స్టడీస్, మానూర్ ఎట్ కరాస్ గుత్తి పాఠశాల & జూనియర్ కళాశాల (బాలికలు)లో సోషల్ స్టడీస్ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని తెలిపారు. నారాయణఖేడ్ పాఠశాల, జూనియర్ కళాశాల (బాలురు)లో ఇంగ్లీష్, కాంగ్టి పాఠశాల & జూనియర్ కళాశాల (బాలురు)లో ఇంగ్లీష్, సోషల్ స్టడీస్, జిన్నారం పాఠ శాల & జూనియర్ కళాశాల (బాలురు)లో మ్యాథ్స్, మానూర్ ఎట్ కరాస్ గుత్తి పాఠశాల & జూనియర్ కళాశాల (బాలికలు)లో మ్యాథ్స్ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని తెలిపారు. మానూర్ ఎట్ కరాస్ గుత్తి పాఠశాల & జూనియర్ కళాశాల (బాలికలు)లో సోషల్ స్టడీస్‌లో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.అదేవిధంగా జిన్నారం పాఠశాల & జూనియర్ కళాశాల (బాలురు)లో స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పోస్టు ఒక్కటి ఖాళీగా ఉందని పేర్కొన్నారు.

### విద్యార్హతలు ఇలా...

డిగ్రీ లెక్చరర్ పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి. అదే సబ్జెక్టులో పీహెచ్ .డి./ఎన్ ఈ టి/ఎస్ ఈ టి అర్హత కలిగిన అభ్యర్థుల కు వరుసగా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. పిజిటి పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌తో పాటు బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలి. టీజీటీ పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో డిగ్రీతో పాటు బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పోస్టుకు ఏదైనా డిగ్రీతో పాటు బిపిఈడి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు.ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 11న ఉదయం 9.00 గంటలకు రీజనల్ కోఆర్డినేటర్, గిరిజన సంక్షేమ గురుకుల కార్యాలయం, మానసాహిల్స్, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు జిరాక్స్ సెట్లతో డెమో, ఇంటర్వ్యూకు హాజరు కావాలని రీజనల్ కోఆర్డినేటర్ నర్సింగ్ రావు తెలిపారు. బాలికల విద్యాలయాల్లో కేవలం మహిళా అభ్యర్థులకు మాత్రమే అవకాశం కల్పించబడుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు డిసిఓ సంగారెడ్డి జిల్లా, 9849237238 నంబర్‌లో సంప్రదించాలని గిరిజన సంక్షేమ గురుకుల రీజనల్ కోఆర్డినేటర్ నర్సింగ్ రావు సూచించారు.

# రేపు పటాన్ చెరులో వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం

### జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

సంగారెడ్డి, ఆగస్టు 9 : తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయుడబ్ల్యూజే ఐజేయూ) పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు రామచంద్రాపూర్‌లోని లక్ష్మీ గార్డెన్స్‌లో జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఆర్.అనిల్ కుమార్ ఆదివారం తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా యూనియన్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తామని అన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలం, హెల్త్ కార్డుల విషయం కూడా చర్చించనున్నట్లు వెల్లడించారు. ఇంకా మిగిలిపోయిన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కె పైసల్ తో పాటు జాతీయ సభ్యులు, రాష్ట్ర సభ్యులు, రాష్ట్ర కమిటీ నాయకులు హాజరవుతారని తెలిపారు. జిల్లా కమిటీ నాయకులు, ఈసీ సభ్యులు, టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్, చిన్న, మధ్య తరహా పత్రికల సంఘం, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, ప్రెస్ క్లబ్‌ల అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు హాజరుకావాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక ఎజెండాగా ఈ సమావేశం జరుగుతున్నందున ప్రతి ఒక్కరు సకాలంలో హాజరు కావాల్సిందిగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.







# గంజాయి తాగకండి.. చెడు దారిలో వెళ్ళకండి



## చిన్న పిల్లల చేతికి సెల్ ఫోన్లు ఇవ్వొద్దు

- గంజాయిని అరికట్టేందుకు సీఎం కఠిన చర్యలు
- టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- సంగారెడ్డిలో అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు

**సంగారెడ్డి, ఆగస్టు 9 (సిరి న్యూస్) :** రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కఠిన చర్యలు తీసుకుంటున్నారని.. యువత గంజాయి కి బానిసలుగా మారవద్దని.. చిన్న పిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వొద్దని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సూచించారు. ఆదివారం రాత్రి సంగారెడ్డి పట్టణంలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో బోనాల పండుగ అత్యంత వైభవంగా జరిగింది. గత 40 ఏళ్లుగా ఈ ఉత్సవాలను ఆయన నిరంతరాయంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి నివాసం నుంచి భవాని మందిర్ మీదుగా దుర్గమ్మ గుడి వరకు నిర్వహించిన శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో, కోలాహలంగా సాగింది. భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఉత్సవాల్లో భాగంగా జగ్గారెడ్డి కుమార్తె జయాచైతన్యరెడ్డి తన నివాసంలో బోనం ఎత్తగా, కుటుంబ సభ్యులు మైసమ్మ, భూలక్ష్మి, దుర్గమ్మ అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ప్రసిద్ధ జోగిని నిషాక్రాంతి సంగారెడ్డిలో బోనమెత్తి ఆడిపాడారు. కాళికామాత, దుర్గామాత వేషధారణలతో వచ్చిన కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పోతరాజుల నృత్యాలు, డప్పు చప్పుళ్లు, కోలాటాలతో సంగారెడ్డి పుర వీధులు మారుమోగాయి.బోనాల ఉత్సవాల సందర్భంగా జరిగిన సభలో జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అందరూ సెల్ ఫోన్లకు బానిసలయ్యారని, దీనివల్ల యువతలో, పిల్లల్లో జ్ఞాపకశక్తి దెబ్బతింటోందని ఆవేదన చెందారు. తల్లులు టీవీ సీరియల్స్ చూస్తూ కాలక్షేపం చేస్తూ చిన్నపిల్లల చేతికి ఫోన్లు ఇస్తున్నారని, ఇది వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. ఒక డాక్టర్ దగ్గర 25 ఏళ్ల సాఫ్ట్‌వేర్



ఇంజనీర్ పడుతున్న మానసిక ఇబ్బందులను తాను స్వయంగా చూశానని చెప్పారు. ఫోన్లను కేవలం సమాచారం కోసమే వాడాలని, అవసరానికి మించి వాడి జీవితాలు పాడుచేసుకోవద్దని హితవు పలికారు.యువత గంజాయి బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. గంజాయి తాగినవాడు సంసారానికి పనికిరాడు, తల్లిదండ్రులకు వంశం లేకుండా పోతుందని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇప్పుడు సిగరెట్లు, చాక్లెట్లు, బర్గర్లలో కూడా మత్తు పదార్థాలు పెట్టి సరఫరా చేస్తున్నారని, తల్లిదండ్రులు పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని కోరారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఎం, మంత్రులు కలిసి తెలంగాణలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే గంజాయిని సీజ్ చేస్తూ ఈ మాఫియాను అరికడుతున్నారని ప్రశంసించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను పెంచుతున్నారని, మనం మన తల్లిదండ్రులను బాగా చూసుకుంటేనే, రేపు మన పిల్లలు మనల్ని చూసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.











# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా?

- ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు నిలిపివేత
- సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల ఇక్కట్లు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

**సిద్ధిపేట, ఆగస్టు 9 (సిరి న్యూస్): ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. డిగ్రీలు, ఇంజినీరింగ్ కోర్సులు పూర్తి చేసినప్పటికీ కళాశాలల నుంచి సర్టిఫికెట్లు పొందలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థుల హక్కులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల కోసం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు.**







సిద్ధిపేటలో నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ అవార్డులు ఆదివారం అందజేసి మాట్లాడారు. 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దళిత విద్యార్థులకు అవార్డులు అందజేసి అభినందించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ వంటి మహనీయులు సాధించిన రిజర్వేషన్ల ఫలితంగానే అనేక మంది విద్యావంతులై ఉన్నత స్థానాలకు చేరుకున్నారని అన్నారు. సమాజం నుంచి పొందిన దానిని తిరిగి సమాజానికి అందించాలనే ఆలోచనతో ఉద్యోగులు తమ వేతనాల నుంచి ప్రతినెలా రూ.10 వేల చొప్పున పొదుపు చేసి రూ.10 లక్షల నిధిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్న న్యూస్ సొసైటీ సేవలు ఆదర్శనీయమన్నారు. ఫీజు చెల్లించలేక తనను ఆశ్రయించిన రోహిత్ అనే విద్యార్థికి ఐదేళ్ల క్రితం సహాయం చేశానని, ప్రస్తుతం ఏడాదికి రూ.6 లక్షల వేతనం పొందుతున్న అతడు తన తొలి ఏడాది సంపాదన మొత్తాన్ని పేద విద్యార్థుల చదువుల కోసం తిరిగి అందించడం స్ఫూర్తిదాయకమని హరీశ్‌రావు తెలిపారు. అలాగే ఎంబీబీఎస్ సీటు సాధించిన శ్రీజ అనే విద్యార్థినికి ఐదేళ్ల ఫీజు తానే చెల్లిస్తానని హామీ ఇచ్చానని, రెండో సంవత్సరం ఫీజును కూడా ఈ సందర్భంగా చెల్లిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించి ఫీజు చెల్లించలేని దళిత విద్యార్థులు తన దృష్టికి వస్తే వారిని డాక్టర్లుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానన్నారు. న్యూస్ సొసైటీకి తనవంతు సహాయంగా రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ప్రకటించారు.




**ప్రభుత్వంపై విమర్శలు**

ఎస్సీ కార్పొరేషన్‌కు బడ్జెట్‌లో రూ.5,403 కోట్లు కేటాయించినట్లు చూపించి, కేవలం రూ.74 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ ఎస్‌డీఎఫ్ నిధుల విషయంలోనూ ప్రభుత్వం తగినంతగా ఖర్చు చేయడం లేదన్నారు. మాదిగ, మాల, ఏకలవ్య, సేవాలాల్, కొమురం భీమ్, బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసినప్పటికీ నిధులు విడుదల చేయకుండా కాగితాలకే పరిమితం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో రూ.19 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించి విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా చూశామని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులను విద్యావంతులు గమనించాలని కోరారు. చదువుకు పేదరికం, కులం అడ్డుకాదని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు హరీశ్‌రావు సూచించారు. నాలుగైదేళ్లు క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని, ఉన్నతాధికారులుగా ఎదిగి తల్లిదండ్రులతో పాటు సిద్దిపేటకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు.